తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-04-ఆగస్టు-2025 | సంపుటి : 3 | సంచిక : 69 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం

# 6న ఢిల్లీలో కాంగ్రెస్ భారీ ధర్నా

- ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నా
- ప్రతి జిల్లా నుంచి 25 మంది కార్యకర్తలు పాల్గొనాలని సూచన
- డీసీసీ అధ్యక్షులు రైల్వే స్టేషన్‌కు తరలింపు బాధ్యత తీసుకోవాలి
- పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం కోసం కాంగ్రెస్ పోరాటం
- రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లు వివరాలు
- సోమవారం ఉదయం చర్లపల్లి నుంచి ఢిల్లీకి ప్రత్యేక రైలు ప్రయాణం
- ధర్నా అనంతరం రాష్ట్రపతికి వినతిపత్రం అందజేయనున్న కాంగ్రెస్ నేతలు
- ట్రైన్‌లోనే ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుడు కార్యకర్తలతో కలిసి ప్రయాణం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న ఢిల్లీలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రతి జిల్లా నుంచి 25 మంది చొప్పున కార్యకర్తలు ధర్నాలో పాల్గొనాలని సూచించారు. ధర్నాలో పాల్గొనే కార్యకర్తలను రైల్వే స్టేషన్ కు చేర్చే బాధ్యతను డీసీసీ అధ్యక్షులు తీసుకోవాలని తెలిపారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిల్లు రూపొందించిన విషయం తెలిసిందే. దీన్ని పార్లమెంట్ లో ఆమోదించేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో చేపట్టిన

మిగతా 2లో



## తెలంగాణ వాటాలో చుక్క నీరు కూడా వదలం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ముదిగొండలో రూ.10 కోట్లతో గోదాం నిర్మాణానికి శంకుస్థాపన
- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సాగర్ ప్రాంతాలకు నీటి కొరత
- కళేశ్వరం అవినీతిని దాచేందుకు విపక్షాల కుట్రలు
- ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీలతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

మిగతా 7లో

## బనకచర్ల పై ఎంతవరకైనా పోరాడతాం

- బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ కఠిన స్థానం
- సీడబ్ల్యూసీ, గోదావరి బోర్డు అనుమతులు తిరస్కరణ
- రేషన్‌కార్డుల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విస్తృతి
- తక్కువ నాణ్యత గల బియ్యానికి ముగింపు..

2లో





## బీసీల మీద బీజేపీకి ప్రేమ లేదు

- బీసీలకు 42% రిజర్వేషన్లపై కేంద్రాన్ని విమర్శించిన కడియం
- అసెంబ్లీలో మద్దతు.. పార్లమెంటులో జాప్యం
- బీజేపీ, బీఆర్ఎస్‌పై ఆగ్రహం
- రిజర్వేషన్ బిల్లులు 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్
- కేంద్ర విధానాలపై ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా

2లో

## పార్టీ పెద్దల పరోక్ష విమర్శలతో సంచలనం రేపిన కవిత

- "ఇంటి ఆడబిడ్డగా కూడా చూడకుండా మాటల దాడులు".. కవిత ఆవేదన
- బీఆర్ఎస్ నేతల నిర్లక్ష్యంపై గట్టిగా స్పందించిన జాగృతి అధ్యక్షురాలు
- లిల్లీపుట్ నాయకుల కుట్రలు ప్రజల ముందే వస్తాయి
- మ్యాచ్ ఫిక్సింగ్ నాకు రాదు.. ఆ అలవాటు వాళ్లకే ఉంది

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్‌లోని పెద్ద నాయకుల తీరుపై కొన్ని నెలలుగా అసంతృప్తి వ్యక్తంచేస్తూ వస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నేరుగా పేర్లు ప్రస్తావించకుండా.. పరోక్షంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిలను ఉద్దేశించి తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఓ పెద్ద నాయకుడు ఇంటి ఆడబిడ్డనని కూడా చూడకుండా తనపై నీచంగా, అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఆరోపించారు. పెద్ద నాయకుడి అండతో సొంత పార్టీ నేతలే తనను ఇబ్బంది పెడుతున్నారని.. ఇవన్నీ ఆషామాషీగా చెప్పడం లేదని, ఆవేదనతో చెబుతున్నానని పేర్కొన్నారు.



ఆ పెద్ద నాయకుడు తనపై చేస్తున్న కుట్రలు తిరిగి ఆయనకే తగులుతాయని వ్యాఖ్యానించారు. తన దగ్గర ఏం జరుగుతోందో తెలుసుకునేందుకు మనుషులను పెట్టారన్నారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని నాశనం చేసిన ఓ లిల్లీపుట్ నాయకుడు తన గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

2లో

## కాళేశ్వరం అవినీతి రిపోర్ట్‌పై కఠిన చర్యలు తప్పవు


- ప్రాణహిత-చేవెళ్లను వదిలి కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు
- వందల కోట్ల ఖర్చుతో పంపింగ్ విఫలం.. నీటి వనరుల వృథా పై ఆక్షేపణ
- ఒక్క రేషన్ కార్డు ద్వారా అన్ని సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు
- ఎన్నికల హామీలు నిలబెట్టుకున్నాం
- ఇళ్లు, విద్యుత్, సన్నబియ్యం, ఆరోగ్య శ్రీపై వివరాలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. జస్టిస్ పీసీ గోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణలో

2లో



## బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు ఐక్యంగా ముందుకు రావాలి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాజకీయాలకు అతీతంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బలహీనవర్గాల ఉద్యోగులు, యువత, రైతులు, వివిధ రంగాల్లో ఉన్న వారంతా సంఘటితమై జేఏసీలుగా ఏర్పడి పోరాటం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన ఆదివారం రాత్రి విలేకరులతో మాట్లాడుతూ భారత్‌జోడో యాత్ర సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని అసమానతలు గమనించారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేపట్టి కులాల జనాభా ఆధారంగా రిజర్వేషన్ల అమలుకు కార్యాచరణను రూపొందిస్తామన్నారు.

2లో

## సైబర్ నేరాలకు చెక్

- సైబర్ నేరాల్లో 228 మంది అరెస్ట్.. 92 కోట్ల మోసాలపై వివరాలు వెల్లడించిన బ్యూరో
- దేశవ్యాప్తంగా 1313 కేసులు, తెలంగాణలో 1089 కేసులతో నిందితులపై రికార్డు
- ఫేక్ కాల్ సెంటర్లు, ఇన్వెస్ట్‌మెంట్, జాబ్ ఫ్రాడ్‌లో పట్టుబడ్డ నేరగాళ్లు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రాష్ట్రంలో ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై తన ఉక్కుపాదం మోపుతుంది. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలను అరెస్ట్ చేస్తూ.. తనదైన శైలీలో దూసుకుపోతుంది. సైబర్ నేరాలను వెంట వెంటనే పరిష్కరిస్తూ.. అటూ.. ప్రజలతో, ఇటూ.. ప్రభుత్వంతో ఔరా అనిపించుకుంటుంది.

మిగతా 2లో



## కవిత వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

- కవిత జ్ఞానానికి జోహార్లు ఎద్దేవా చేసిన జగదీశ్ రెడ్డి
- కేసీఆర్ శత్రువులు మాట్లాడిన భాషనే కవిత వాడుతోందని విమర్శ
- ఉద్యమ విజయాలు, ఓటముల బాధ్యత నాపైనే.. స్పష్టం చేసిన ఎమ్మెల్యే
- పార్టీనే తుది నిర్ణయం.. వ్యక్తిగతంగా ఏదైనా చేస్తామంటే భ్రమే

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్లు, బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని చూస్తున్న వారు ఏం మాట్లాడుతున్నారో.. కవిత అదే మాట్లాడుతున్నారని విమర్శించారు జగదీశ్ రెడ్డి. కేసీఆర్ శత్రువులు ఉపయోగించిన పదాలను కవిత వల్లె వేస్తున్నారని ఆక్షేపించారు. ఆదివారం సూర్యాపేటలోని తన కార్యాలయంలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.



నల్గొండ జిల్లాలో 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలు, గెలుపునకు తాను బాధ్యుడను అయితే ఓటమికి కూడా తానే బాధ్యుడనని.. పార్టీ అంతిమంగా ఫైనల్ అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# బనకచర్లపై ఎంతవరకైనా పోరాడతాం

ధర్మారం (తెలంగాణ ముచ్చట్లు):



ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాల మేరకే బనకచర్ల అనుమతులను సీడబ్ల్యూసీ, గోదావరి నదీ యజమాన్య బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ తిరస్కరించాయన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ అభ్యంతరాలతో కేంద్రం పర్యావరణ అనుమతులు నిలిపివేసిందన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఇటీవల దిల్లీలో జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్లపై తమ వాదనలు గట్టిగా వినిపించామని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర విభజన చట్టం, 1980గోదావరి నదీజలాల పంపిణీ ఒప్పందాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఇవన్నీ తెలిసిన భారత రాష్ట్ర సమితి నేతలు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ఉత్తమ్ విమర్శించారు.

84 శాతం మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం

రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 89 లక్షల రేషన్‌కార్డులు ఉండగా.. తమ ప్రభుత్వం వచ్చాక ఆ సంఖ్య 98.59లక్షలకు చేరిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా 8.64లక్షల కొత్త కార్డులు జారీ చేసిందని తెలిపారు. గతంలో 2.81కోట్ల మందికి నాసిరకమైన దొడ్డు బియ్యం పంపిణీ చేశారని.. ఇప్పుడు 3.17కోట్ల మందికి నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నామని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం ఎవరూ తినడం లేదనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ భారీ ధర్నా

(మొదటి పేజీ తరువాయి)



ఉద్యమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. . ఈ నెల 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ అమలు చేసేందుకు ఈ ధర్నా చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 5న పార్లమెంట్ లో తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాలపై చర్చించేలా పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం కోసం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల 6న జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా, 7న రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన రిజర్వేషన్లు బిల్లును రాష్ట్రపతి ఆమోదం తెలపాలని కోరుతూ రాష్ట్రపతిని కలిసి వినతి పత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా 6న జంతర్ మంతర్ వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమంలో రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చేందుకు టీపీసీసీ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక రైలును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారంఉదయం 9 గంటలకు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలు ఢిల్లీకి ప్రయాణం అవుతుందని, అందుకోసం ప్రతి జిల్లా డీసీసీల నుంచి కార్యకర్తలను పంపించాల్సిన బాధ్యత ఆయా జిల్లాల అధ్యక్షులదేనని ఆయన స్పష్టం చేశారు. ధర్నా అనంతరం ఈ నెల7న సాయంత్రం ఢిల్లీ నుంచి తిరుగు ప్రయాణం అవుతుందని పేర్కొన్నారు. ఢిల్లీకి వచ్చే కాంగ్రెస్ కార్యకర్తలు విధిగా వారి ఆధార్ కార్డ్ ను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

*కార్యకర్తలతో కలిసి ఢిల్లీ వెళ్లనున్న ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుడు

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుడు ఢిల్లీకి ప్రయాణించనున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరుతూ ఢిల్లీలో చేపట్టనున్న ధర్నాలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొననున్నారు. కార్యకర్తలు వెళ్లే ట్రైన్ లోనే ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు కుమార్ గౌడ్ ప్రయాణించనున్నారు. వీరు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి నాగపూర్ వరకు కార్యకర్తలో కలిసి ప్రయాణించనున్నారు.

# పార్టీ పెద్దల పరోక్ష విమర్శలతో సంచలనం రేపిన కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల జగదీశ్‌రెడ్డి ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కవితను ఉద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందిస్తూ కవిత ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో సంచలనం రేపుతున్నాయి. మీడియా సమావేశంలో కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె మాటల్లోనే.. "ఇగ ఏం జెప్పాలన్నా.. నా బాధ.. కొందరు నాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. ఒక ఆడబిడ్డగా భావించి యావత్ తెలంగాణ బాధపడింది.

అనేకమంది ఎక్కడికక్కడ స్పందించారు. ఏమైందో ఏమోగానీ.. బీఆర్ఎస్ పార్టీలోని అన్నదమ్ములు మాత్రం స్పందించలేదు. దీని వెనుక బీఆర్ఎస్‌కు చెందిన పెద్ద నాయకుడు ఒకరి హస్తం ఉంది. అందుకే పార్టీ నాయకులెవరూ స్పందించలేదని బలంగా నమ్ముతున్నాను. ఆ కుట్రలు చేసిన పెద్ద నాయకులు నా దగ్గర ఒక పది మందిని పెట్టి.. నా చుట్టూ జరిగే అంశాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ చావు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. కానీ, బాగా పెద్దగా ఉన్న నాయకుడికి అర్థం కావాల్సింది ఏమంటే.. అక్కడేం జరుగుతుందో కూడా నాకు సమాచారం వస్తూనే ఉంటుంది. మీరు ఏ సమయంలో ఎవరిని కలిశారు. నామీద వ్యాఖ్యలు చేయడానికి ఎవరిని ప్రోత్సహించారు? మీరు ఎంత కిందకు దిగజారి ఒక ఆడబిడ్డ మీద అటువంటి వ్యాఖ్యలు చేయిస్తున్నారు.. అన్నీ నేను గమనిస్తూనే ఉన్నాను. ఇవాళ మీరు తాత్కాలికంగా శునకానందం పొందొచ్చు. కానీ దేవుడున్నాడు. కచ్చితంగా



అది మీకు తిరిగికొట్టే సమయం వస్తుంది. ఇగ రెండోది.. ఒక లిల్లీపుట్ నాయకుడు. నల్గొండలో బీఆర్ఎస్‌ను నాశనం చేసిన ఆ లిల్లీపుట్ నాయకుడు.. ఆమెవరు, ఈమెవరు..? అని నా గురించి మాట్లాడుతున్నారంటే.. ఆయనకు ప్రోత్సాహం ఇస్తున్నదెవరో ప్రజలు ఆలోచించాలి. ఎన్నడూ ప్రజాఉద్యమాలు చేయలేదాయన.. కేసీఆరే లేకపోతే.. ఆయనెవరు? ఈ లిల్లీపుట్ నాయకుడు మాట్లాడగానే.. ఇంకో చిన్నపిల్లగాడు, నిన్న మొన్ననే మా పార్టీలోకి వచ్చినవాళ్లు కూడా ఎలాపడితే అలా మాట్లాడుతున్నారు. చిన్న పిలగాడివి..చిన్నపిలగాడిలా ఉండుబాబూ.. (కవితపై వ్యాఖ్యలు చేసిన కార్తీక్‌రెడ్డిని ఉద్దేశిస్తూ..). పెద్దవాళ్ల విషయాల్లో తలదూర్చకు. నీ వెనకాల చాలా మంది ఉన్నారని అనుకుంటున్నావేమో? వాళ్ల సంగతికూడా ప్రజల్లోకి వస్తది. సీఎం రమేశ్ ఎందుకు వ్యాఖ్యలుచేశారో నాకు తెలియదు. ఆయన వ్యాఖ్యల వెనుక నేను కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అవడానికి సంబంధం ఉందనుకుంటున్నాను. నాకు ఎవరి సపోర్ట్‌లేదు. మ్యాచ్ ఫిక్సింగ్ నాకు రాదు.. ఆ అలవాటు వాళ్లకేఉంది. ఆవేదనతో చెబుతున్నా.. రాజకీయం చేయొచ్చుగానీ.. నీచంగా ఒక ఇంటి ఆడబిడ్డమీద ఇటువంటి మాటలు మీరే అనిపించడం ఏమిటి?" అని కవిత నిలదీశారు.

# కాళేశ్వరం అవినీతి రిపోర్ట్‌పై కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

సాగునీటి కోసమని రూ.36 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల నిర్మించామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమీషన్‌ల కోసమే ఈ ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ఆరోపించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.

కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు ఖర్చు చేశారని ఆక్షేపించారు. ఇప్పటివరకు కాళేశ్వరం నుంచి 70 టీఎంసీల పంపు చేసిన నీళ్లు కూడా వృథా అయ్యాయని విమర్శించారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గంలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి పాల్గొని మాట్లాడారు. కేవలం కాంట్రాక్టర్లను ధనికులను చేయడానికి మాత్రమే కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. మల్లన్నసాగర్‌కు ఎల్లంపల్లి నుంచి నీరు వస్తోందని.. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో నిర్మించామని గుర్తుచేశారు. గతంలో 15 లక్షల ఎకరాలకు ఎల్లంపల్లి నుంచి సాగు నీరు వచ్చేదని.. అలాంటి ఎల్లంపల్లి ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ ఫెయిల్ అయిందని మండిపడ్డారు. వంద మీటర్లు పంపింగ్ చేయాలంటే రూ.4 వేల కోట్లు అవసరని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

'ఒక్క రేషన్ కార్డు ద్వారా ఎంతమంది ఏ ఏ స్కీములు తీసుకున్నారో తెలుస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇండ్లు,



కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించాం. కాంగ్రెస్‌ను ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. 10 వేల ఇళ్లు సిద్దిపేట జిల్లాకు అమలు అయ్యాయి. గజ్వేల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తాం. మా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మందికి 200 యూనిట్‌ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నాం, రూ. 12 వేల కోట్లతో సన్నబియ్యం ఇస్తున్నాం. రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ. 10 లక్షల వరకు పెంచాం. సుమారు రూ.9 వేల కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తాం. సిద్దిపేట జిల్లాలో రూ.36 కోట్లతో స్కూళ్ల మరమ్మతు చేశాం. సిద్దిపేట జిల్లాలో 3967 నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నాం. 88 వేల మంది రైతులకు సుమారు రూ.100 కోట్లు రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. సుమారు 41 వేల మందికి గ్యాస్ స్కీమ్ అమలు చేశాం' అని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు.

# కవిత వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ అని ఎద్దేవా చేశారు. కొంతమంది ఏదో చేయాలని ఊహించుకుంటున్నారని విమర్శించారు. తాను పార్టీకి సైనికుడునని ఉద్ఘాటించారు. కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో తాను 50సార్లు కలిశానని గుర్తుచేశారు. కవిత గురించి మాట్లాడటం వృథా అని విమర్శించారు.

కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపైనే చర్చించామని క్లారిటీ ఇచ్చారు జగదీశ్ రెడ్డి. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేమని, అందులో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. తాను చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు ఎమ్మెల్యేగా గెలి



చానని.. కానీ కొంతమంది గెలవలేదు కదా? అని ప్రశ్నించారు. కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పుకొచ్చారు. తన దృష్టికి వచ్చి ఉంటే స్పందించేవాడినని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీలకు 42%రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు ఐక్యంగా ముందుకు రావాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన సర్వే చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టం చేసి, గవర్నర్ ఆమోదంతో ఢిల్లీకి పంపించిందన్నారు. ప్రభుత్వపరంగా తమ బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వరిస్తున్నామని తెలిపారు. ఈ నెల 5, 6 తేదీల్లో ఢిల్లీలో కార్యక్రమమే కాకుండా బిల్లు ఆమోదం పొందే వరకు ఉద్యమం కొనసాగాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు బీసీ రిజర్వేషన్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వ్యతిరేకిస్తే తమకు రాజకీయ ఉనికి ఉండదనే వాతావరణం కలుగజేసే బాధ్యత ప్రతి బలహీనవర్గాల బిడ్డపై ఉందన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణన చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కవితవి కంటితుడుపు చర్యలని, కడుపులో కత్తులు పెట్టుకుని అడ్డుకోవడం వద్దు అని అన్నారు. నిర్ణయం ఆగిన వద్ద అడగకుండా హైదరాబాద్‌లో ధర్నాలు చేయడం రాజకీయ డ్రామాగా మంత్రి విమర్శించారు. 50 శాతం రిజర్వేషన్లు దాటవద్దని సుప్రీంకోర్టు చెప్పినట్లు చెబుతున్నారని, కాని 10 శాతం ఈబీసీతో 50 శాతం రిజర్వేషన్లు దాటినందున ఆ నిబంధనకు కాలం చెల్లిందన్నారు. రాజ్యాంగాన్ని వందలసార్లు సవరించుకున్నామని, ఇప్పుడు బీసీల 42 శాతం రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, అందుకు అన్ని రాజకీయపార్టీలు సహకరించాలని మంత్రి కోరారు. అందివచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని, దయచేసి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందరూ భాగస్వామ్యలయినట్లు బీసీ రిజర్వేషన్‌లో భాగస్వాములు కావాలన్నారు. సర్వేలో పాల్గొనని వారికి బీసీ రిజర్వేషన్లపై విమర్శించే హక్కు లేదన్నారు. బలహీనవర్గాలకు న్యాయం జరగాలని ఉంటే కేటీఆర్ ఢిల్లీకి రావాలని, బీఆర్ఎస్, బీజేపీతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల సాధనరే ఢిల్లీకి రావాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోకాలడ్డితే రాబోయే కాలంలో కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రభుత్వం వస్తుందని, అప్పుడు బిల్లును అమలు చేసి తీరుతామన్నారు. బలహీనవర్గాలకు న్యాయం జరిగేందుకు అవసరమైన రాజ్యాగం సవరణలు చేస్తుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్‌రావు, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఆకారపు భాస్కర్‌రెడ్డి, వైద్యుల అంజన్‌కుమార్, సిరాజ్ హుస్సేన్, ఎండీ తాజ్, పడాల రాహుల్, అనిల్ పాల్గొన్నారు.




# సైబర్ నేరాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా 2025 సంవత్సరంలో 228 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి శభాష్ అనిపించింది.

సైబర్ క్రైమ్‌లో అరెస్ట్ అయిన నిందితులపై దేశవ్యాప్తంగా 1313 కేసులు, తెలంగాణలో 1089 కేసులు నమోదైనట్లు గుర్తించింది సైబర్ సెక్యూరిటీ బ్యూరో. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఆదివారం సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వెల్లడించారు. ఇప్పటి వరకు రూ. 92 కోట్లు మోసం చేసినట్లు విచారణలో వెల్లడించారు. 66 మంది ఫేక్ కాల్ సెంటర్ నేరాల్లో అరెస్టు, 77 మంది ఇన్వెస్ట్‌మెంట్, జాబ్ ఫ్రాడ్ కేసులో అరెస్టు చేశారు.

మరో 18 మంది సైబర్ నేరాలు, 13 మంది ఆన్‌లైన్ ట్రేడింగ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ కేసుల్లో అరెస్ట్ అయ్యారు. నిందితుల్లో ఎక్కువగా ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బ్యాంక్ ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించారు. ఫేక్ కాల్ సెంటర్



కేసులో గుజరాత్‌లో 63 మందిని అరెస్టు చేశారు. అమెరికా పౌరులని టార్గెట్ చేస్తూ మోసాలకు సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్నారు. అలాగే సూరత్ కేంద్రంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న 20 మందిని అరెస్టు చేశారు. ఆన్‌లైన్‌లో లైంగిక వేధింపుల కేసుల్లో 15 మందిని ఈ ఏడాది అరెస్ట్ చేశామని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వెల్లడించారు.



# బీసీల మీద బీజేపీకి ప్రేమ లేదు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీజేపీ పై కాంగ్రెస్ నాయకుడు కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు చేసారు. స్థానిక సంస్థలు, విద్య, మరియు ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆమోదించినప్పటికీ, పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఇవ్వకుండా జాప్యం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీలో ఈ బిల్లుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మద్దతు ఇచ్చినప్పటికీ, పార్లమెంట్‌లో ఈ బిల్లును చట్టబద్ధం చేయడానికి ఈ రెండు పార్టీలు సహకరించడం లేదని విమర్శించారు. ఈ బిల్లులు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందని, కానీ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ప్రజల దృష్టిని మళ్లించేందుకు "గారడి పనులు" చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని, ఈ విషయం ప్రజలకు స్పష్టంగా తెలిసిపోయిందని కడియం శ్రీహరి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుక నిర్ణయించిందని, ఈ బిల్లులకు అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతు లభించినప్పటికీ, కేంద్రం నుండి సానుకూల స్పందన రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సోమవారం-04- ఆగస్టు 2025


# మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీ సత్య ప్రసాద్ వెంపటి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన**

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రోజు శ్రీ విజయ దుర్గ నృత్యాలయా గురువు శ్రీ సత్య ప్రసాద్ వెంపటి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వన్దే వన్దే వాని భవాని, గణపతి కౌతం , జయము జయము, బృందావ న నిలయే, నమశ్శివాయతే, రామదాసు కీర్తన, శివాష్టకం, జతిస్వరం, అన్నమాచార్య కీర్తనలు, దశావతారం, జావళి, ఆనంద తాండవం అంశాలను కళాకారులూ స్వేత్చా, స్వతంత్ర, భువన, అఖిల, కమల, సహస్ర, వైష్ణవి, హాన్విత, తేజస్వి, జీవన, కమాలిక, సాత్విక, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.





## నాచారంలో అనాహా డెర్మా అండ్ ఆర్థో క్లినిక్ ప్రారంభోత్సవం




◆ **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:** నాచారం డివిజన్ లో అనాహా డెర్మా & ఆర్థో క్లినిక్ లో చర్మ సంబంధిత సమస్యల కొరకు అలాగే ఆర్తో సంబంధిత సమస్యల కొరకు నాచారం ప్రధాన రహదారిపై అనాహా డెర్మా & ఆర్థో క్లినిక్ ప్రారంభోత్సవం ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించడం జరిగింది. డాక్టర్ సుష్మ సుకృతి ఎంబిబిఎస్, ఎండిడివిఎల్ (ఓస్మానియా), డిఎన్బ డ్యూయల్ బోర్డ్ సర్టిఫైడ్ డెర్మటాలజిస్ట్ , డాక్టర్ డి. ప్రదీప్ వర్మ,ఎంబిబిఎస్, ఎంఎస్ ఆర్థో,ఎఫ్ఐజెఆర్ లో కలిసి ఈ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ నాచారం లో ఈ క్లినిక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని తెలియజేశారు. పేద పేషెంట్లు వస్తే వారికి వీలైనంత తక్కువ ఖర్చులో వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సామల రఘు ప్రసాద్, సామల రంగ , శ్రీలత, బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కాలేరు జై నవీన్ ,కట్ట బుచ్చన్న గౌడ్,విటల్ యాదవ్ , రామ చందర్ ,సంపత్ యాదవ్, యూసుఫ్ మక్బూల్, సుగుణాకర్ రావు ,వాసు నరసింహ శివ చంద్రశేఖర్ ఈశ్వర్ యాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

◆ **ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**

**మల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు:** శ్రావణమాస బోనాల ఉత్సవాల్లో సందర్భంగా ఆదివారం మల్లాపూర్ ఈదమ్మ అమ్మ వారి దేవాలయం విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, నెమలి అనిల్,బొంగోని ఉమేష్ గౌడ్, దంతురి రాజు గౌడ్, కోయిగూర బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి ,మెరుపుల బాలరాజ్ గౌడ్, పర్వతాళ్లు, బెల్లం శ్రీనివాస్ ,సోనీ ,రాంపల్లి సాయి, గుడేసా సాయి ,టిల్లు ,జయంత్ ,వినేష్ విక్కీ మరియు ఆలయ కామిటి సభ్యులు అచ్చగొని శంకర్ గౌడ్ తీగుల్లా శ్రీనివాస్ ,యాదగిరి, సతీష్ ,మరియు దేవాలయ కమిటీ సభ్యులు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## బోనాల పండుగ ఉత్సవాల లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

◆ **కార్పొరేటర్ జెర్రీపోతుల ప్రభుదాస్**

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:** మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో జరిగిన బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గొల్లురి అంజయ్య బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ కూరగాయల మార్కెట్ లో బోనాల ఉత్సవాలు

◆ **మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్**

**కుషాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:** మేడ్చల్మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కుషాయిగూడ కూరగాయల మార్కెట్ లో బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ వ్యాపారులకు, కుషాయిగూడ వాసులకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి మెలిసి, శాంతియుతంగా బోనాలు జరుపుకోవాలని సూచించారు. అమ్మవార్ల ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతులు, వ్యాపారులు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉండాలని అమ్మవార్లను ప్రార్తించానన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో కుషాయిగూడ మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ సభ్యులు సుధాకర్, వెంకటేష్,



పి నర్సింహా రెడ్డి, రవి నాయక్, ఉప్పల లింగయ్య, కుమరయ్య, రమేష్ గౌడ్, యాదగిరి, రఘు, కె శ్రీను, లడ్డ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దమ్మాయిగూడ జాతీయ మాల మహానాడు సంఘం అధ్యక్షులుగా నాగరాజు

**దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ జాతీయ మాల మహానాడు సంఘం అధ్యక్షులుగా అరిగే నాగరాజు నియామకం. జాతీయ మాల మహానాడు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరశురాం ఆర్ జి కే కాలనీకి చెందిన అరిగే నాగరాజు ను దమ్మాయిగూడ మున్సిపాలిటీ జాతీయ మాల మహానాడు సంఘం అధ్యక్షులుగా ప్రకటిస్తూ నియామక పత్రాన్ని చైతన్య భూమి ప్రాంగణంలో మాల సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా నూతనంగా నియమించబడ్డ దమ్మాయిగూడ మున్సిపాలిటీ మాల సంఘం అధ్యక్షులు అరిగే నాగరాజు మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై, రాజ్యాంగ పరిరక్షణకై మాల సంఘం ఉన్నతిని కాపాడుతూ నా జాతికి సేవ చేస్తానని తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు, అధ్యక్షులు అబ్బులు ,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ,మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ,కాలనీ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాధాకృష్ణ , మాల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు దుబాయ్ రాజు, కోశాధికారి చేన్నయ్య , ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు,మాల సంఘం కమిటీ సభ్యులు కె.వి రావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ లో కురుమ సంఘం భవనం ప్రారంభోత్సవం



◆ **ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

**హబ్సిగూడ, తెలంగాణ ముచ్చట్లు:** ఉప్పల్ నియోజకవర్గంలో హబ్సిగూడ డివిజన్ లోని అదివారం వెంకట్ రెడ్డి నగర్లో కురుమ సంఘం భవనం ను మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి ,కురుమ సంఘం అధ్యక్షులు అల్లం కొమురయ్య, ప్రధాన కార్యదర్శి వనకల్ల వెంకటేష్,కోశాధికారి చేవెల్లి కిషోర్,చెవళ్ళ మల్లయ్య,గుమ్మల కొమురయ్య, దొడ్డి కొమురయ్య, కొయ్యడ మల్లేష్, దొడ్డి వెంకటయ్య, దొడ్డి సిద్ధిమల్లేష్,అల్లం నర్సింహా,ఒగ్గు రత్నయ్య, పల్ల మహేందర్,గుడుగుంట్ల శ్రీశైలం, గుడుగుంట్ల చందు,బాను, భాస్కర్, బంటు సందీప్,గుడుగుంట్ల వెంకటేష్, గుముల నారాయణ,వానకల్ల కొమురయ్య,పల్ల బాలయ్య, గుముల అశోక్,ఒగ్గు జంగయ్య, గుడుగుంట్ల జంగయ్య,గొల్ల కొమురయ్య, గోటికే రామకృష్ణ, గోటికే సత్తయ్య, గుడుగుంట్ల యాదయ్య, గడ్డం రమేష్,వడ్డెపెల్లి స్వామి, దొడ్డి ముత్యాలు మద మహేష్, కురుమ సంఘం సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

### దివ్య సాయి గార్డెన్స్ కాలనీ లో డ్రైనేజీ రోడ్ సమస్యలపై కాలనీ వాసులతో చర్చించిన

## మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి

**నాగారం, తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ నియోజకవర్గం లో నాగారం మున్సిపాలిటీ పరిధి 14 వ వార్డు దివ్య సాయి గార్డెన్స్ కాలనీ లో సందర్శించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,కాలనీ వాసులతో డ్రైనేజీ మరియు రోడ్ సమస్యలపై చర్చించినరు. కాలనీవాసులకు అధికారులతో మాట్లాడి డ్రైనేజీ మరియు రోడ్ పనులను పరిష్కరిస్తానని ముప్పు శ్రీనివాస్ రెడ్డి చెప్పారు .

ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ పంగ హరి బాబు . కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని సమస్యలు గూర్చి వివరణగా తెలియజేశారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




## మతిస్థిమితం లేని స్నేహితుడికి చేయూత

- **రేహాబిటేషన్ సెంటర్ లో చేర్చిన మిత్రులు.**

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన వెంగళ దాసు రమేష్ కొన్నేళ్లుగా మతిస్థిమితం లేకుండా ఉన్న స్థితిని గ్రహించిన పదవ తరగతి మిత్రులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా రమేష్ ను హనుమకొండలోని రిహాబిటేషన్ సెంటర్ లో చేర్చి స్నేహం గొప్పతనాన్ని చాటుకున్నారు. హసన్ పర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 198990 10వ తరగతి బ్యాచ్ కి చెందిన వెంగళదాసు రమేష్ తన కుటుంబ పరిస్థితుల వలన కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి హసన్ పర్తి స్మశాన వాటికలో జీవితం గడుపుతున్నాడు. స్మశానంలో కార్యక్రమాలకు వచ్చిన వారు తెచ్చిన ఆహార, పానీయాలని నిత్యం స్వీకరిస్తూ, స్మశానం లోనే నిద్రిస్తూ జీవితం గడుపుతున్నాడు. వెంగళదాస్ రమేష్ మిత్రులైన 10వ తరగతి బ్యాచ్ కి చెందిన స్నేహితులు ఆదివారం స్నేహితుల దినోత్సవం ను పురస్కరించుకొని మిత్రులందరు రమేష్ కు కటింగ్,స్నానం చేయించి అనంతరం రెండు జతల బట్టలను అందించి రమేష్ తో కలిసి సహా పంక్తి భోజనం చేయడంతో మిత్రుల గొప్పతనాన్ని చాటుకున్నారు. పదవ తరగతి గ్రూపు కుటుంబ సభ్యుల సూచనలతో తోటి మిత్రులైన కడార్ల పరమేశ్వర చారి, ఎలుక రాజు సదానందం, దండుగూడెం రాజ్ కుమార్, గుడికందుల సురేష్,ఆరెల్లి వెంకటస్వామి, సయ్యద్ అహ్మద్, మట్టెడ సురేందర్, బోనగాని రమేష్ గౌడ్ లతో హన్మకొండలోని హెల్పింగ్ హ్యాండ్ రీహబిటేషన్ సెంటర్ లో చేర్పించారు. అదే సెంటర్లో అధిక మద్యం సేవించి, మత్తు పానీయాలకు అలవాటు పడిన వారితో కలిసి ఫ్రెండ్షిప్ డే కేక్ కట్ చేశారు.





## యువతపై సోషల్ మీడియా ప్రభావం

- **సత్సంగం ఆధ్యాత్మిక జీవనానికి ఆక్సిజన్.**
- **స్వామి తత్వదానంద మహారాజ్.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

యువత పెడదోవ పట్టకుండా వారిని సక్రమ మార్గంలో నడపటానికి స్వామి వివేకానంద బోధనలు ఎంతగానో దోహదపడతాయని హైదరాబాద్ రామకృష్ణ మఠం స్వామీజీ తప్పదానంద మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం సత్తుపల్లి శివారులో గల హ్యూమన్ ఎక్సలెన్స్ భవనం (వివేకానంద ప్రాంగణం) లో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మంచి ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. తాగి తందనాలు ఆడటానికి బదులు సమయాన్ని సత్కర్మలకు ఉపయోగించాలని సూచించారు. తనను తాను తెలుసుకొని నలుగురికి ఉపయోగపడడానికి ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి అవసరమన్నారు. సత్సంగం ఆధ్యాత్మిక జీవనానికి ఆక్సిజన్ లాంటిది అన్నారు. సత్సంగం ద్వారా ఆత్మను ఉత్తేజ పరచడం, ఆనందం, సంతృప్తి, ప్రశాంతత లభిస్తుందన్నారు.

ప్రస్తుత సమాజంలో మనిషికి శీల సంపద ఎంతో అవసరం అన్నారు. సత్సంగం ఆత్మను ఉత్తేజపరుస్తుంది. మనలోని ఒంటరితనాన్ని పోగొడుతుంది, ప్రశాంతతను కలిగిస్తుంది అని వివరించారు. అన్ని మతాల సారాంశం ఆధ్యాత్మిక జీవనం, తోటి వారికి సహాయం చేయడమే అన్నారు.కార్యక్రమానికి ముందు భగవంతున మనన, స్మరణ, ధ్యానము, భజన కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ భావ ప్రచార పరిషత్ తెలంగాణ మాజీ కన్వీనర్ సూర్య ప్రకాష్, యూవ ప్రచార పరిషత్ ఉపకన్వీనర్ పవన్, ఖమ్మం జిల్లా కన్వీనర్ కెఎస్ పి రాయ్, పాల్గొన్నారు. రామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు, చల్లగుల్ల శ్రీనివాస్, చల్లగుండ్ల అప్పారావు, గట్టె వాసు, ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## 50వ వివాహ వార్షికోత్సవ వేడుకలు బాబా సాహెబ్ సన్నిధిలో తాడేపల్లి విజయ, అబ్బులు దంపతులు

**దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు**





వివాహ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సన్నిధిలో తాడేపల్లి విజయ అబ్బులు దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం ఆదివారం జరుపుకున్నారు.దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధి లోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని చైతన్య భూమి ప్రాంగణంలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 178వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి తాడేపల్లి విజయ అబ్బులు ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి స్మరించుకున్నారు. తాడేపల్లి విజయ అబ్బులు దంపతుల అపురూప బంధానికి ,ఆదర్శ దాంపథ్యానికి నిలువెత్తు రూపం నాడు ఆ శీతరామ చంద్రులు ఈ స్వాతి చంద్రులు ప్రేమకి చక్కటి సన్మానం వీడలేని బంధంలా తెలుగింటి పుతారేకులా అర్ధనారీశ్వరులై ఈ జీవితకాలం ఆదర్శ దంపతులుగా వుండాలని పలువురు తాడేపల్లి విజయ అబ్బులు 50వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు, అధ్యక్షులు అబ్బులు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ,కాలనీ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాధాకృష్ణ ,మాల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు దుబాయ్ రాజు, కోశాధికారి చేన్నయ్య , ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు,మాల సంఘం కమిటీ సభ్యులు కె.వి రావు, మనోజ్,మాల కుటుంబ సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొని వారికి ఆశీస్సులు అందించారు.



## బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న మల్లాపూర్ అంబేద్కర్ సంఘం

- **గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు**
- **నెమలి అనిల్ కుమార్**

**మల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు:**



ఉప్పల్ నియోజకవర్గంలో మల్లాపూర్ డివిజన్ లోని అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం బోనాల పండుగ వేడుకలో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి, అమ్మవారికి ముక్కులు చెల్లించుకున్నారు.

## కోటి 7 లక్షల 50 వేల రూపాయ లతో అభివృద్ధి పనుల కు శంకుస్థాపన

- **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
- **కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**చిల్కానగర్, తెలంగాణ ముచ్చట్లు:**

చిల్కానగర్ డివిజన్ లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో 1 కోటి 7 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జి హెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. కళ్యాణ్ పూరి లోని ఇందిరా నగర్, జాహిద్ నగర్ లో మరియు బీరప్ప గడ్డలో భూగర్భ డ్రైనేజీపనులు ఈస్ట్ కళ్యాణపురిలో బ్యాలెన్స్ కమ్యూని టీ హాల్ వర్క్ పనులకు రాఘవేంద్రనగర్ కాలనీ చిల్కానగర్ బొడ్రాయి వెనకాల వీధిలో సిసి రోడ్ల పనులకు చిలుకానగర్ మరాలా మైసమ్మ ఆలయం వద్ద స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అహర్నిశలు ప్రజలలో ఉంటూ ప్రజలతో మమేకమై బస్తీలలో కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందిస్తున్నానని కొనియాడారు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిలుక నగర్ డివిజన్లో గత నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 98 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నుండి చిల్కానగర్ డివిజన్ కి ఎనలేని నిధులు వస్తున్నాయని చిలుక నగర్ డివిజన్ పట్ల వారు ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు వారికి అభినందనలు తెలుపుతున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున బస్తివాసులు పాల్గొన్నారు.








## శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ, ఖమ్మం వారి ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు;**

ఆదివారం సొసైటీ సభ్యులు కుటుంబ సమేతంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఖమ్మం నందు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ తాసిల్దార్ దొడ్డారపు సైదులు, వారి చేతుల మీదుగా శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ లోగోను మరియు సొసైటీ విధివిధానాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా వన వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వెలుగుమట్ల పార్కు నందు ఒక మొక్కను నాటి వందనం సమర్పించారు. శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్ , గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, రాచర్ల రాజు, అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్, ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు, సమన్వయకర్త సర్వయ్య, గౌరవ సలహాదారులు పోలూరి పరశురాములు, సభ్యులు అనగాపోరల్ల కృష్ణ, కానుగుల వేణు, వరికళ్ళ లక్ష్మీనారాయణ అవునురి అశోక్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ప్రారంభోత్సవం కార్పొరేటర్

**మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ డివిజన్ శాంతినగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి.ఆలయ కమిటీ,కాలనీ వాసులతో కలిసి ఆలయ కమాన్ ను. ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మన్నే సిద్దిరాములు, ముఖ్య సలహా దారులు కావాలి శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ, ఏ వి డి రవేంద్రన్, నడికుడి భాస్కర్, అధ్యక్షులు పబ్బతి వేంకటేష్, ఉపాధ్యక్షులు కొండం రావేందర్ రెడ్డి,తన్నీరు కొండల్ రావు, కోశాధికారి చిన్న రాజు ప్రేమ్ కుమార్,ప్రధానకార్యదర్శి బాదే ఆంజనేయులు, సహాయ కార్యదర్శి బచ్చ నర్సింహా, సంబరం శివ కుమార్, కార్యనిర్వాహన కార్యదర్శి అంబంటి సందీప్, గాదెగోని అజయ్, గువ్వల భరత్ కుమార్,ఆలయ అర్చకులు శ్రీమాన్ రాఘవేంద్ర చార్యులు, వల్లపు సాయి కుమార్,ఈగ అంజన్న, తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, పసల లూకాస్, సుధాకర్, నాగిరెడ్డి, అలుగుల అనీల్ కుమార్,కాటేపల్లి విజయ్ కుమార్,అల్వాలా భాస్కర్,జనగాం రామకృష్ణ,కుశంగల సతీష్,లకన్, కాసోజు సత్తి,భీమ్ సేన,కరుణాకర్ రెడ్డి, మౌలానా,మమతా, పుషలత,మంజుల, చంద్రకళ,సబితా,రజితమ్మ, శారదా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.







# జర్నలిస్టులకు అండగా ఉంటాం

- వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం
- మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర 2వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ
- మాజీ డిప్యూటీ సిఎం రాజయ్య,
- మాజీ ఎంపి దయాకర్

**ఖాజీపేట్,తెలంగాణ ముచ్చట్లు:**

ఈ నెల 12న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రెండవ రాష్ట్ర మహాసభ కు సంబంధించి సన్నాహక సమావేశం ఆదివారం ఫాతిమానగర్ లోని పాస్టరాల్ సెంటర్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి మాజీ డిప్యూటీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ ఎంపి పసునూరి దయాకర్,మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు బోడ డిన్న ముఖ్యఅతిథులుగా హాజరై మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ "మాదిగ జర్నలిస్టులకు అండగా ఉంటాం, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ప్రజలకూ, ప్రభుత్వానికీ వారధులుగా నిలుస్తారని, పేదల కోసం పోరాటం చేయడమే వారి అసలు పని అని, ఇది గర్వ కారణమని పేర్కొన్నారు.

మొదటి జర్నలిస్టు మాదిగే అని, అది జాతి గౌరవంగా చెప్పుకోవచ్చని వారు అన్నారు. జర్నలిస్టులు లేని సమాజాన్ని ఊహించలేమని, సమాజ మార్పులో వారి పాత్ర అపారమని అన్నారు. "మనం అందరం ఒకటిగా ఉంటే ఏవైనా దాడులు, బెదిరింపులు ఎదుర్కోవచ్చు చెట్టుకు నేల, జర్నలిస్టుకు జనం అండగా ఉన్నంత వరకే నెరవుతుంది" అని హితవు పలికారు.

విశిష్ట అతిథులుగా పాల్గొన్న తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్,మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ,మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్ మాదిగ లు మాట్లాడుతూ ...జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు వెళ్లాలని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని సూచించారు.

జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, అలాగే 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్,ప్రేమ్,గూడూరు కరుణాకర్,కరీంనగర్ జిల్లా నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సందెల రాజు, కోడెపాక భాస్కర్, పెండెల శ్రీనివాస్, హన్మకొండ విజయ్ కుమార్, చుక్క సతీష్, బొచ్చు సీను ,హన్మకొండ ప్రసాద్,ఏలూరి కరుణాకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.





# కడియం ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేకపోవడం సిగ్గుచేటు

- మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య
- రాజ్యాంగాన్ని రక్షించాలని స్పీకర్‌కు హితవు

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**



"తాను ఏ పార్టీలో ఉన్నారో చెప్పలేని స్థితిలో ఉన్న నేత ప్రజల్లో నడవడానికి అర్హత కోల్పోతారు" అని మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య వ్యాఖ్యానించారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి కడియం శ్రీహరి పై విమర్శల వర్షం కురిపించిన రాజయ్య, "మీడియా వాళ్లు అడిగితే కనీసం ఏ పార్టీలో ఉన్నాడో చెప్పలేని పరిస్థితిలో కడియం ఉన్నాడు. ఆయన వెంట తిరిగే కార్యకర్తలైనా మీ సార్‌ను అడగండి – 'సార్, మీరు ఇప్పుడే ఏ పార్టీలో ఉన్నారు?' అని," అంటూ తీవ్రంగా విమర్శించారు.

"అన్నం పెడితేనే కడుపు నిండదు, బాధ్యతగా మాట్లాడితేనే ప్రజాస్వామ్యం బతుకుతుంది," అని రాజ్యాంగ వ్యవస్థల ప్రాముఖ్యతను ఆయన చాటి చెప్పారు.డిఫెక్షన్ కేసుల విషయానికి వస్తే, "స్పీకర్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నవారు. పార్టీ నాయకుడిలా కాకుండా పీఠాసీనుడిగా వ్యవహరించాలి. సుప్రీంకోర్టు చెప్పినట్టు మూడునెలల వ్యవధిలోపే నిర్ణయం తీసుకోవాలి. ఆలస్యం రాజ్యాంగ పరిరక్షణను తుంచేస్తుంది," అని ఆయన వ్యాఖ్యానించారు.

ఇప్పటి పరిస్థితిని గత ఘటనలతో పోల్చుతూ, "2014లో టీడీపీ, 2018లో కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వచ్చారు. కానీ అప్పట్లో కేసీఆర్ గారు వారి ఇంటికెళ్లి కండువా కప్పిన సందర్భం లేదు," అని గుర్తు చేశారు.కడియం శ్రీహరి తనతో పాటు 25 మంది ఎమ్మెల్యేలతో వస్తానని చెప్పినా, మంత్రి పదవిపై వేసిన ఆశలు నెరవేరలేదని, ఇవన్నీ ప్రజాస్వామ్యంపై అవమానకరమైన చర్యలేనని రాజయ్య స్పష్టం చేశారు.చివరిగా, "స్పీకర్ తక్షణమే పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై రాజ్యాంగం ప్రకారం చర్యలు తీసుకోవాలి. లేకపోతే తన పదవికి రాజీనామా చేయడం మంచిది. లేకపోతే ఇది ప్రజాస్వామ్యానికి చెరువులో రాయి వేసినట్టే అవుతుంది," అని ఆయన హెచ్చరించారు. ప్రెస్ మీట్ లో రాజయ్యతో పాటు,నాయకులు బొద్దు ప్రభుదాస్,కర్ర సోమిరెడ్డి, కమలేష్,సురేష్,మహేందర్,కుర్సపల్లి రమేష్,జోజి,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# జయశ్రీని ఆశీర్వదించిన కాంగ్రెస్ యువనేత అడపా అనిల్ చౌదరి..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన కొమ్మనబోయిన రామారావు కుమార్తె జయశ్రీ ఓణీల అలంకరణ వేడుక ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబాబు, కృష్ణారావు, కొమ్మనబోయిన నరసింహారావు, ప్రసాద్, పవన్, వారాల వీరయ్య, రవి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం లో ఎన్టీఆర్ కటౌట్ లాంచ్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఖమ్మం ఆగస్టు 14 నా ఎన్టీఆర్ నటించిన వార్ 2 సినిమా విడుదల సందర్బంగా ఆదివారం రోజున ఖమ్మం వినోద్ థియేటర్ లో జిల్లా ప్రెసిడెంట్ నున్న నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కటౌట్ లంచ్ చేయడం జరిగింది ఈ సందర్బంగా అభిమానుల సమక్షంలో నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ఆగస్టు 14 నా విడుదల కాబోతున్న వార్ 2 మూవీ ని అభిమానులు అందరూ భారీ హిట్ చేయాలనీ ఆదేశించారు ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ నున్న నాగేశ్వరావు మరియు చెవుల ఉపేందర్ వేణు సతీష్ గోపి శివ జాన్ బాబు రవి ఆది గోగుల మరియు ఇతర గ్రామాల నుంచి వచ్చిన అభిమానులు అందరూ పాల్గొన్నారు



# యూఏఈకి ఉచిత వీసాలు

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పరిధిలోని ఆబుదాబిలో ఉపాధి కల్పనకు ఉచిత వీసాల జారీకి ఏడీఎన్‌హెచ్, జీటీఎం సంస్థలు మరోసారి నియామకాల మేళా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాయి. ఈనెల 16న జగిత్యాలలో, 17న నిజామాబాద్‌లలో ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు.

క్లీనింగ్ విభాగంలో పని కల్పించడానికి ఇంటర్వ్యూలను నిర్వహించనుండగా.. 21 ఏళ్లు నిండి, 38 ఏళ్లలోపు వయసున్న వారు ఈసీఎన్ఆర్ పాస్‌పోర్టు కలిగి ఉంటే నియామకాల మేళాకు హాజరు కావచ్చు. ఎంపికైన వారికి మన కరెన్సీలో రూ.22 వేల వేతనం ప్రతి నెలా చెల్లించనున్నారు. ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించనున్నారు.



# స్నేహ సంపద

స్నేహానికి ఎల్లలు లేవు
స్నేహానికి పరిమితులు లేవు
స్నేహం ఒక మహా ప్రవాహం
మధుర జ్ఞాపకాలు స్నేహితులు

స్నేహం త్యాగాన్ని కోరుతుంది
ఆప్యాయత ప్రేమను కురిపిస్తుంది
స్నేహం సంతృప్తిని కలిగిస్తుంది
అభివృద్ధిని చేకూరుస్తుంది

సన్మార్గంలో పయనింపజేస్తుంది
స్నేహమేరా జీవితం
స్నేహమేరా శాశ్వతం
స్నేహానికన్న మిన్న ఈ లోకాన లేదు

రచన
దేవులపల్లి రమేశ్,
సిద్దిపేట, నంగునూర్





# ప్రకృతిని కాపాడుకోవడం ప్రజలందరి కర్తవ్యం

- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు
- చొప్పకట్లపాలెంలో ఇంప్రూవ్ యువర్ డే క్లాస్


**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రకృతిని కాపాడుకోవడం ప్రజలందరి కర్తవ్యం కావాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చొప్పకట్లపాలెం గ్రామంలో ఇంప్రూవ్ యువర్ డే అనే వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతి నిర్వహించారు. ఈ శిక్షణా తరగతిలో ఎంపిక చేసిన 60మంది అభ్యర్థులు పాల్గొన్నారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోకపోతే ఏ యుద్ధాలు లేకుండానే మానవాళి విధ్వంసం జరగనుందని అన్నారు. నీళ్ళు కొనుక్కుంటున్న మనం గాలి కొనుక్కుని బ్రతకాల్సిన పరిస్థితులు ఎదుర్కోబోతున్నామన్నారు. ప్రతి మనిషి తన ఇంట్లో ఆహారాన్ని, ఔషధాలను అందించే మొక్కలను నాటాలని, పిల్లల పెంపకంలో మొక్కలను పెంచడం అలవాటు చేయాలన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో పాటు కుటుంబ విలువలు కాపాడుకోవడానికి కృషి చేయాలని కోరారు.మెరుగైన సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగ బద్దంగా, శాస్త్రీయ దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. అలవాట్లను మార్చుకోవడం ద్వారా మనిషి మహాత్ముడిగా ఎదగొచ్చన్నారు. విజయాలు సాధించేందుకు ఆటంకంగా నిలిచే మైండ్ ట్రాప్స్ వదిలించుకోవడం తప్పనిసరి అవసరమన్నారు. ఈ ప్రపంచంలో పనికిరాని వ్యక్తి అంటూ ఉండరన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, బోయినపల్లి సురేష్, కొండేటి ప్రవీణ్, నెల్లూరు కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు, సిపిఎం నాయకులు కిలారు సురేష్, బూర్గుల అప్పాచారి,చలమల అజెయ్, హరికిషన్ రావు, బండి శ్రీను, పున్నయ్య,బొప్పాల అజెయ్, తెలుగుదేశం నాయకులు ఏసుపోగు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కుర్ర పాపారావు, యడ్లపల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అందంతో అద్భుతం చేయాలా..

అమ్మాయిలు అందంగా,నిగారింపుగా ఉంటే చూడటానికి చాలా బాగుంటుంది. అందువల్లనే అమ్మాయిలు తమ ముఖ సౌందర్యాన్ని కాపాడుకోవడానికి ఎన్నో ప్రయోగాలు చేస్తుంటారు.అంతే కాకుండా మార్కెట్‌లో దొరికే క్రీమ్స్ వాడుతూ..తమ చర్మాన్ని పాడు చేసుకుంటారు.అయితే ఇంట్లోనే ఈ చిట్కాలు పాటిస్తే మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. అంతేకాకుండా,మెటిమలు కూడా ఉండవంట. కాగా, అది ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నూనె ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందంట. కొబ్బరి నూనెలో ఆముదం మిక్స్ చేసి రోజూ ముఖానికి అప్లై చేయాలి. ఇలా చేయడం వలన ఫేస్ నీట్‌గా క్లీన్‌గా ఉంటుంది.వేసవి కాలంలో ముఖం జిడ్డుగా తయారవుతుంది. అయితే ఈ సమయంలో కొబ్బరి నూనెలో ఆముదం కలిపి రాత్రి సమయంలో ఫేస్‌కు అప్లైచేసి పడుకుంటే, చర్మం పై ఉన్న టాన్ తగ్గి, ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా తెల్లవారేసరికి అందంగా కనిపిస్తారంట. అలాగే కొబ్బరి నూనెలో ఆముదం కలిపి ఉదయం స్నానం చేసే ముందు ఫేస్‌కు అప్లై చేసి, 10 నిమిషాల తర్వాత స్నానం చేస్తే, మొటిమలు తొలగిపోతాయి. ముఖం అందంగా,కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా ముఖంపై ముడతలు లేదా సన్నని గీతలు వంటి కనిపించినా, రాత్రి పడుకునే సమయంలో ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షించడమే కాకుండా ముఖంపై వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి.






# పాలకూరతో ఆరోగ్యం.. రోజూ తింటే జరిగేది ఇదే!

ఆకు కూరలు అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ముఖ్యంగా చాలా మంది పాలకూరను ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఎందుకంటే దీనిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. పాలకూరలో విటమిన్ ఏ, సి,కె తో పాటు ఐరన్ , మెగ్నీషియం, పొటాషియం ఉన్నాయి. అందు వలన దీనిని క్రమం తప్పకుండా తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం. పాల కూరను ప్రతి రోజూ మన ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణవ్యవస్థ మెరుగు పడటమే కాకుండా మలబద్ధకం సమస్య నుంచి బయటపడుతాము. అలాగే ప్రతిరోజు పాలకూరను క్రమం తప్పకుండా తినడం ద్వారా కిడ్నీ సమస్యలు దరి చేరవు. పాలకూరలో ఐరన్ చాలా ఎక్కువగా ఉంటుంది. అందువలన ఈ సమస్యతో బాధపడే వారు ప్రతి రోజూ పాల కూరను తినడం వలన ఐరన్ లోపం రాకుండా చూసుకోవచ్చు.అంతే కాకుండా పాలకూర రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను రాకుండా ఆపుతుంది. పాలకూరలో ఉండే విటమిన్ కె ఎముకల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది. చర్మం నిగారింపులో కూడా పాలకూర ముఖ్య పాత్రపోషిస్తుంది.

# గుండె జబ్బులు జయించాలంటే ఈ పనులు చేయాల్సిందే..!

ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలామంది గుండె జబ్బులతో బాధపడుతున్నారు.. అయితే ఈ సమస్య ఒకప్పుడు వయసు పెరిగిన వారిలో మాత్రమే కనిపించేది కానీ ఇప్పుడు పాతికేళ్లు కూడా నిండని వారిలో కనిపిస్తూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తోంది..మరి గుండె సంబంధిత సమస్యల ద్వారా అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య కూడా పెరిగిపోతోందని చెప్పవచ్చు. అయితే చాలా వరకు గుండె సమస్యలకు కారణం.. మారుతున్న జీవనశైలి.. తీసుకుంటున్న ఆహారంలో మార్పులే అని నిపుణులు చెబుతున్నారు. మరి ప్రతిరోజు ఈ పనులు చేస్తే మాత్రం గుండె జబ్బులను జయించవచ్చు అని కూడా నిపుణులు సూచిస్తున్నారు. ఇకపోతే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడంతో పాటు వ్యాయామం తగ్గడం వంటి కారణాలవల్ల గుండెపోటు వస్తుందని.. రోజు రోజుకి పెరుగుతున్న గుండె సమస్యల నుంచి బయట పడాలంటే జీవనశైలి లో కచ్చితంగా కొన్నిరకాల మార్పులు చేసుకోవాలని నిపుణులు సైతం సూచిస్తున్నారు.. ఇక రోజువారి జీవితంలో మూడు రకాల పనులు చేస్తే గుండె సమస్యలు వచ్చే ప్రమాదం నుంచి బయట పడవచ్చట..అవేమిటంటే గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో నడక




కీలకపాత్ర పోషిస్తుంది. కాబట్టి రోజులో కనీసం 30 నిమిషాలు వేగంగా నడవాలని.. వేగంగా నడవడం వల్ల కండరాలు బలంగా మారడమే కాకుండా గుండె రక్తాన్ని పంపు చేసే సామర్థ్యం కూడా పెరుగుతుందని సమాచారం.. అలాగే ప్రతిరోజు సూర్య నమస్కారాలను చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచిస్తున్నారు.. యోగాలో ఒక భాగం అయిన సూర్య నమస్కారం వల్ల మొత్తం 12 రకాల వ్యాయామాలు చేసినట్లు అవుతుంది.. ఉదయాన్నే మీరు కనీసం 20 నిమిషాలు ఈ ఆసనాలు వేయడానికి కేటాయిస్తే.. ఖచ్చితంగా గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అయి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.. గుండె జబ్బులు రాకుండా ఉండాలి అంటే సైకిల్ తొక్కడాన్ని అలవాటుగా చేసుకోవాలి. వారంలో నాలుగు నుంచి ఐదు రోజులైనా కనీసం రోజుకు 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కడం అలవాటు చేసుకుంటే గుండె సంబంధిత సమస్యలు దూరం అవుతాయి.

# డయాబెటిక్ పేషెంట్లు ఈ డ్రింక్స్ తాగితే చాలా మంచిది?

డయాబెటిక్ పేషెంట్లు ఇప్పుడు చెప్పే టీలని తాగితే వారి ఆరోగ్యానికి మేలు కలుగుతుంది.తులసి టీలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి.తులసి ఆకులు హైపోగ్లైసీమిక్ ప్రభావాలను కలిగి ఉన్నాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. దీని కోసం, ఒక కప్పు వేడి నీటిలో కొన్ని తులసి ఆకులను వేసి 5 నిమిషాలు మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత రుచి కోసం కొంచెం తేనె కలుపుకుని తాగేయొచ్చు.వాము జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వాము టీ తయారు చేయడానికి ఒక గ్లాస్ నీటిలో పావు చెంచా వాము వేసి 5 నిమిషాలు మరిగించండి. కాస్త ఆ తర్వాత వడకట్టి తాగాలి. డయాబెటిక్ బాధితులకు మెంతి టీ మరొక గొప్ప ఎంపిక. మెంతులలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర శోషణను తగ్గిస్తుంది. మెంతి టీ చేయడానికి, ఒక కప్పు వేడి నీటిలో ఒక చెంచా మెంతులు వేసి 10 నిమిషాలు అలాగే పక్కన పెట్టి తాగేయండి. రుచి కోసం కావాలంటే మీరు నిమ్మరసం కూడా యాడ్ చేసుకోవచ్చు.దాల్చిన చెక్క టీ మధుమేహాన్ని నియంత్రించడంలో ఉత్తమమైనది. దాల్చినచెక్క రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క టీ చేయడానికి, ఒక కప్పు నీటిలో దాల్చిన చెక్క చిన్న ముక్క వేసి కాసేపు మరగనివ్వాలి. ఆ తర్వాత టీకి బదులుగా తాగేయాలి.ఇంకా అలాగే మధుమేహ వ్యాధిగ్రస్తులకు అత్యంత ఆరోగ్యకరమైన టీలలో గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీలోని పాలీఫెనాల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతే కాదు, గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. షుగర్ సమస్యలు ఉన్న వారు దూరంగా ఉండాల్సిన ఆహారాల్లో టీ కూడా ఒకటి. ఇందులో పాలు, పంచదార ఉన్నందున దీనిని నివారించడం మంచిదని చెబుతున్నారు. అయితే డయాబెటిక్ పేషెంట్లు పైన చెప్పిన టీలని తాగితే వారి ఆరోగ్యానికి ఖచ్చితంగా చాలా మేలు కలుగుతుంది. కాబట్టి వాటిని తాగండి.అయితే డాక్టర్ సలహా మేరకు మాత్రమే తాగండి.





# ఈ విషయాల గురించి డాక్టర్లు పేషెంట్లతో అసలు చెప్పరట..

ఆరోగ్యం పాడైతే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్తుంటారు. వారు కూడా వ్యాధికి సంబంధించిన మందులు ఇస్తారు. అయితే చాలా మంది డాక్టర్లు మంచి ఆహారం తీసుకోండి అని సలహా ఇస్తారు. కానీ ఎలాంటి ఆహారం తీసుకోవాలి? ఎప్పుడు తీసుకోవాలి అంటూ కొన్ని విషయాల గురించి విడమర్చి చెప్పరు. అయితే కొన్ని విషయాలను పేషెంట్లకు డాక్టర్లు అసలు చెప్పరట. మరి ఆ విషయాలు ఏంటో తెలుసుకోండి. కొన్ని వ్యాధులకు మందులు మాత్రమే పరిష్కారం కాదట.. మందులు వేసుకున్నా ఆహారం కూడా సరిగ్గా తీసుకోవాలట. లేదంటే ఫలితం ఉండదు అని తెలుస్తుంది. షుగర్, పీసీఓఎస్, థైరాయిడ్, ఉదర సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి మందులతో పాటు ఆహారం ముఖ్యం. ఆ వ్యాధులకు కారణమయ్యే ఆహారాలను అసలు ముట్టుకోవద్దట.ఒకరికి విషం, మరొకరికి ఔషధం.. సన్నగా, ఎముకలు బయటకు కనిపించే శరీరం అంటే ఎక్టోమార్ఫ్ గల వారు ఎక్కువ పిండి పదార్థాలు, తక్కువ ప్రోటీన్లు ఉండే ఆహారం తీసుకోవాలి. తియ్యటి, పుల్లటి, ఉప్పు, మంచి కొవ్వులు ఉన్న ఆహారం తీసుకోవచ్చు. శరీరాన్ని బట్టి ఆహార అలవాట్లు ఉండాలట. ఎండోమార్ఫ్ అంటే స్థూలకాయం, కొవ్వు ఉండే శరీరం గల వారు తక్కువ పిండిపదార్థాలు, ప్రోటీన్లు ఉన్న ఆహారం తీసుకోవాట. మందులు బలమైనవే. కానీ వాటిని ఎంత కాలం వాడతారు, ఏ ఔషధాలతో కలిపి తీసుకుంటున్నారు? అనే విషయాలను బట్టి మంచి చెడులు ఉంటాయట. చాలా మందుల మీద ఎక్కువ కాలం వాడితే కాలేయానికి హానీ అని రాసి మరీ ఉంటుంది. పారాసిటామల్ వల్ల, గర్భనిరోధక మాత్రల వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. అందుకే డాక్టర్ ను ఈ విషయం అడిగి తెలుసుకోవడం ముఖ్యం. మందులు వాడుతున్నప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్, స్మోకింగ్ మానేయాలి. దీని వల్ల సమస్యలు మరింత పెరుగుతాయి. సో డాక్టర్లు చెప్పని ఈ విషయాల గురించి మీరే అవగాహన పెంచుకోవాలి.

# సమ్మర్ స్పెషల్ సీమచింతకాయలు..

సీమచింతతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. విటమిన్‌సి సమృద్ధిగా ఉన్నందువల్ల సీమ చింతకాయ తింటే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్, ఎ, బి, సిలతో పాటు మెగ్నీషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా వుంటాయి. సీమ చింతలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి, ఎ, పొటాషియం, ఐరన్ లాంటి అనేకానేక విటమిన్లు, మినరల్స్ ఇందులో ఉన్నాయి. ఇందులోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచి, ఏకాగ్రతను కలిగించే గుణం వీటిలో వున్నాయి.చీమ చింతకాయలను మధుమేహులు కూడా తగు మోతాదులో తింటే ఏమి కాదంటున్నారు నిపుణులు. సీమ చింతకాయలలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులను త్వరగా పెంచదు. అలా డయాబెటిస్ ఉన్నవారికీ సీమచింత మంచి ఆహారమే. బరువు తగ్గాలనుకునేవారికి చీమచింత కాయలు మంచి ఆహారం అంటున్నారు. చీమచింతలో క్యాల్షియం నిల్వలున్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడతాయి. మానసిక ఒత్తిడితో బాధపడేవారికి చీమ చింతకాయలు ఔషధంలా పనిచేస్తాయి. మోతాదుకి మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. సీమ చింత కాయలో విటమిన్‌ఎ ఉంటుంది. దీంతో కంటిచూపు మెరుగ్గా ఉండేలా చూస్తుంది. కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. అలా బరువు తగ్గాలనుకునేవారికి సీమచింత మంచి ప్రత్యామ్నాయం. గర్భిణీలు, బాలింతలు వీటిని తినకుండా వుండటమే మంచిదని చెబుతున్నారు. వగరుగా వుండే చీమచింతకాయలు తింటే గొంతు పట్టుకుంటుంది కనుక వాటిని తినకూడదని చెబుతున్నారు.




# లవంగాలు తింటున్నారా..!

లవంగాలు తినడం చాలా మందికి అలవాటు. ఏదైనా తిన్న వెంటనే మౌత్ ఫ్రెషనర్‌గా కూడా చాలా మంది లవంగాలు తింటుంటారు. కొందరు ఆరోగ్యానికి మంచిదని తింటారు.అయితే లవంగాలు ఆరోగ్యానికి మంచిదే అయినా.. ఈ తప్పులు చేయొద్దని అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అవేంటో తెలుసుకుందాం. ఇక లవంగాలు తినడం వలన లైంగిక సామర్థ్యం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటారు. అంటు వ్యాధులు, కాలేయ సమస్య రక్తంలో చక్కెర నియంత్రణకు లవంగం చాలా మంచిది అంటారు. లవంగాలు వేడిచేస్తాయనే ఉద్దేశంతో రోజూ వాడం. మసాలా కర్రీలు వండుకునేప్పుడు వాడుతుంటాం. కానీ లవంగాల్లో బయోయాక్టివ్ గుణాలున్నాయి. అందువల్ల వీటిని రోజు వాడాలని సూచిస్తారు. లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, ఫెనోలిక్ గుణాలు ఉంటాయి. సీ విటమిన్ కూడా ఉంటుంది. ఇవి మన శరీరంలోని విష వ్యర్థాలు తిలగిస్తాయి. ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. లవంగాల్లో యూజెనాల్ అనే తైలం ఉంటుంది. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులతో బాధపడేవారు రెగ్యులర్‌గా లవంగాలు వాడడం వలన ఉపశమనం కలుగుతుంది. పేస్టుల తయారీలో లవంగాలను వాడడం యాడ్స్‌లో చూస్తుంటాం. యూజెనాల్ తైలం యాంటిసెప్టిక్‌లా పనిచేసి చిగుళ్లను కాపాడుతుంది. నోట్లోని రకరకాల సమస్యలను పోగొడుతుంది. హానికర



బ్యాక్టీరియాను చంపేస్తుంది. మన పొట్టలోపల అంతా క్లీన్ చేస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గ్యాస్, పొట్ట ఉబ్బరం, అజీర్తిని తగ్గిస్తాయి. జీర్ణరసాలు ఊరేలా చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో లవంగాలు పనిచేస్తాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతాయి. అని కూడా అంటారు. టైప్-2 డయాబెటిస్ రాకుండా లవంగాలు పనిచేస్తాయి. లవంగాల్లో యూజెనాల్ అయిల్ బ్రెయిన్ కణాలకు టెన్షన్ తగ్గిస్తాయి. బ్రెయిన్ హీట్ ఎక్కకుండా చేస్తాయి. నాడీ సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి. గర్భిణులు, చిన్నారులు లవంగాలు తినకపోవడం చాలా మంచింది. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు లవంగాలు వాడుకోవాలి. లేదంటే సమస్య తీవ్రం అవుతుంది. రక్తస్రావం అయ్యే అవకాశం ఉన్నవారు కూడా లవంగాలను తినకూడదు. లివర్ సమస్యలు ఉన్నవారు కూడా లవంగాలు తినకూడదు.లవంగాలు రోజూ తినడం మంచిదే అయినా అతిగా తింటే లేనిపోని సమస్యలు వస్తాయి. కాబట్టి లవంగాలు తినే విషయంలో జాగ్రత్తలు అవసరం.





# నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదు..

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉంటే, గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు.

నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్ట పోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు కట్టలేదని అన్నారు.

కృష్ణాపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టం పాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు.

గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిర్లక్ష్యం చేశారని, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు.

రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది అని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటిలో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు.

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాలో 7 మండలాలు లేకుండా విభజన చట్టం జరిగిందని, ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏ.పి. లో కలుపుతుంటే స్పందించలేదని అన్నారు. చుక్క నీటి వాటాను కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, వీరికి పది లక్షల రూపాయల పరిమితి గల ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు.

మానవీయ కోణంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 22 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎస్సి ఎస్టి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేలా 104 యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందిస్తామని అన్నారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాల జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గోదాముల ద్వారా రైతులు పండించే వరి, ఇతర పంటల స్టోరేజీ సమస్య తీరుతుందని అన్నారు. ఉగాది నుంచి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నదని అన్నారు. 500 రూపాయల బోనస్ వల్ల వరి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి గోదాములు ఖమ్మం జిల్లాలో చాలా అవసరం పడతాయని, మరింత విస్తరణ దిశగా ప్రణాళికలు తయారు చేస్తామని అన్నారు. ముదిగొండ చుట్టు పక్కల రైతులకు ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

*వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో 51 సొంత గోడౌన్లు ఉన్నాయని, దీంతో పాటు స్టోరేజ్ కోసం ప్రైవేట్ గోదాంలను కూడా వినియోగిస్తున్నామని అన్నారు. ప్రతి జిల్లాలో అదనంగా గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిమాండ్ ఉన్న చోట వెంటనే భూ కేటాయింపులు చేసుకొని అదనపు వేర్ హౌసింగ్ నిర్మిస్తున్నామని అన్నారు.

అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుసంధానభాషగా హిందీని కాదనలేం

భాషాప్రయుక్త రాష్ట్రాలు ఉనికిలోకి వచ్చిన తర్వాత, మన దేశంలో ఆయా భాషల చరిత్ర వికాసం తదితర అంశాల పట్ల ఆసక్తి పెరిగింది. వివిధ భాషల పరస్పర అనువాదాలతో భారతీయ సాహిత్యం విస్తరించింది. కాలక్రమంలో పాలనా సౌలభ్యం దృష్ట్యా ఉత్తరాది, తదితర రాష్ట్రాల విభజన మరోమారు జరిగింది. అయినా ఉమ్మడిగా ఉండి విడిపోయిన రాష్ట్రాల భాష మాత్రం ఒకటిగానే ఉంది. ఇక కొన్ని రాష్ట్రాలలో అక్కడి భాషాభిమానం రాజకీయాల మూలాన దురభిమానానికి దారితీసింది (ఉదాహరణకు తమిళనాడు). కేరళ, కర్ణాటక రాష్ట్రాలు తమ భాషాభిమానాన్ని రాజకీయంగా చాటుకుంటున్నాయి. తెలుగునాట మాత్రమే ఉదారవాద చరిత్ర వల్ల ఇంగ్లీష్ మోజులో మాతృభాష ఉనికికి ప్రమాదం ఏర్పడిరది. ప్రస్తుతం దేశంలో త్రిభాషా సూత్రం అమలులో ఉన్నందువల్ల రెండో భాషగా హిందీ బోధన పట్ల వివాదం చోటుచేసుకొంది. ఇంగ్లీషుతో పాటు హిందీ ఒక అనుసంధాన భాషగా ఆరు, ఏడు దశాబ్దాలుగా దేశమంతా వ్యాపించిన తరువాత, ఇప్పుడు కొన్ని రాష్ట్రాలు తమ విద్యాలయాల్లో హిందీని రెండో భాషగా వ్యతిరేకిస్తున్నాయి.




రాజ్యాంగరీత్యా హిందీ 'రాజ్యభాష'గా అమల్లోకి వచ్చిన తర్వాత కూడా, ఇంగ్లీషుతో పాటు మిగతా 22 భారతీయ భాషలను సమానస్థాయిగా జాతీయ భాషలుగా ఆమోదిస్తున్నారు. అయితే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల అత్యుత్సాహ ప్రకటనల వల్ల ఇతర భాషలపై హిందీ పెత్తనం వహిస్తున్నదనే భావన బలపడుతున్నది. అధికార రాజకీయాల వివాదాల మధ్య హిందీ బోధన మరోసారి చర్చనీయాంశంగా మారిపోయింది. హిందీ భాషా రాష్ట్రాలు త్రిభాషా బోధన విషయంలో మాతృభాష హిందీతో పాటు ఇంగ్లీషు, సంస్కృతం తప్ప దక్షిణాది భాషలను బోధించడం లేదు. ఆచరణలో హిందీ భాషీయులకు ఇతర భారతీయ భాషలను నేర్చుకోవాలనే ఉత్సాహం లేదు. పైగా దక్షిణాది భాషల పట్ల ఒక అంతర్గత చులకన భావం హిందీని వ్యతిరేకించే వాతావరణాన్ని రాజకీయంగా పెంచి పోషించింది. భాషాపరమైన రాజకీయాలు, ఇష్టాయిష్టాలను పక్కన పెడితే, జనబాహుళ్యంలో హిందీకి ఉన్న వాడుకను తక్కువగా అంచనా వేయలేము. దేశవ్యాప్తంగా వ్యాపార వాణిజ్య రంగాలలో పర్యాటక క్షేత్రంలో, ముంబై సినీరంగం వల్ల, హిందీ గీతాలు, వెబ్ సిరీస్‌లతో హిందీ భాష ఎంతగానో విస్తరించింది. తమిళనాడు, మహారాష్ట్రలకు అక్కడి రాజకీయ పార్టీల, గ్రూపుల అధికార రాజకీయ ప్రయోజనాల రీత్యా హిందీ పట్ల అభ్యంతరం ఉండొచ్చు. కాని ఆచరణలో ఒక ఆధునికభాషగా హిందీని ఎవరైనా సులువుగా నేర్చుకోగలరనే వాస్తవాన్ని నిరాకరించలేం.

మరోవైపు ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భోజ్‌పురి, మైథిలి, మాగధి, బొందిలి తదితర ప్రాంతీయ (స్థానీయ) భాషలను హిందీ మింగివేసిందనే వాదనలో బలం లేదు. అక్కడి ప్రాంతీయ మాండలికాలకు హిందీ పాలనా భాషగా ఒక చారిత్రక అవసరంగా పరిణమించింది. ఎలాగైతే గోండి, సవర, బంజారా తదితర భాషలకు పరిమితులున్నాయో వాటికీ అంతే! జాతీయోద్యమ కాలం నుంచి, ఈ దేశంలోని వివిధ భాషల మధ్య ఖడిబోల్ హిందీ ఒక అనుసంధాన భాషగా రూపొందింది. ఇంగ్లీష్‌తో పాటు హిందీ ఈ రోజు దేశ ప్రజలను ఏకం చేసే వాహికగా ఉన్నది. బోధన, శిక్షణ పరంగా కేంద్రీయ హిందీ సంస్థాన్, నిదేశాలయ్ తదితర హిందీ విభాగాల ద్వారా కేంద్ర ప్రభుత్వం గత 50 సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. దక్షిణ భారత హిందీ ప్రచారసభతో పాటు ఇతర ప్రాంతాల హిందీ ప్రచార సంస్థలు ఆ భాషా వ్యాప్తికి కృషి చేస్తున్నాయి. ప్రస్తుతం హిందీ కేవలం ఉత్తరాది భాషగా కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాకుండా, ఇతర భారతీయ భాషలతో పాటు జాతీయ స్వభావాన్ని సంతరించుకొంది. ఒక లంకెగా, అనుసంధాన భాషగా అభివృద్ధి చెందింది. అయితే ఉర్దూ పదాలను తొలగించి సంస్కృత పదభూయిష్టంగా మారిన మాట వాస్తవం. ఇతరత్రా మణిపురి, సంతాలీ భాషలు తప్ప, ఆయా తెగలకు, గిరిజనులకు చెందిన భాషలు విస్తరించే అవకాశం లేదు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల నిమిత్తం ఇంగ్లీషు, ప్రాంతీయ భాషలను నేర్చుకోవలసిందే! మన దేశ కాల పరిస్థితుల్లో జాతీయ అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకుంటే ఇంగ్లీషు హిందీ తప్ప ప్రత్యామ్నాయాలున్నాయా? విదేశాల్లో ఉద్యోగాల కోసం జర్మనీ, ఫ్రెంచి మొదలైన భాషలను నేర్చుకోవడం అతి కొద్దిమందికే సాధ్యం.

# ప్రజాపాలనను చూసి తరించండి

పాదయాత్రలో భాగంగా మా అందోల్ నియోజకవర్గానికి వస్తున్న మీకు నా ప్రజల తరపున నేను ఆహ్వానం పలుకుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలోని ప్రతి మారుమూల పల్లె కూడా అభివృద్ధి పథంలో నిలబడిరది. పదేండ్లలో ఎనలేని అభివృద్ధితో దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ నిలిచింది. అయితే, మీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలు నమ్మిన ప్రజలు మీకే ఓటు వేసి ఒక అద్భుతమైన విజన్ కలిగిన కేసీఆర్ నాయకత్వాన్ని కూడా కాదనుకున్నారు. ఈ సందర్భంలో 18 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి గురించి క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలనుకోవడం చాలా సంతోషకరమైన విషయం. పాదయాత్రల వల్ల ఏమైనా ప్రయోజనం కలిగిందా అంటే ఒక్క వైఎస్‌ను మాత్రమే గుర్తుచేస్తుంటారు అక్కడక్కడా. కానీ, మీరేం ఆశించి పాదయాత్ర చేస్తున్నారో తెలియదు కానీ కొన్ని విషయాలు పెద్దలైన మీ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిగణనలోకి తీసుకుంటారని, వాటివల్ల మా ప్రాంతానికి మా ప్రజలకు కొంత మేలు జరుగుతుందని ఆశతో ఈ కింది విషయాలను మీకు తెలియజేస్తున్నాను.



మేడమ్, మీరు చేస్తున్న ఈ పాదయాత్ర జాతీయ రహదారుల పైనుంచి కాకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి చేస్తే మీకు మంచి అవగాహన కలిగేది. ఎందుకంటే మీరు నడిచే దారిలో రైతులను పలకరిస్తుంటే వారు మీ ప్రభుత్వం పాలన గురించి ఎలా ఫీల్ అవుతున్నారో మీకు ప్రత్యక్షంగా తెలిసేది. కేసీఆర్ పదేండ్ల పాలనలో రైతులు ఎలా సంతోషంగా ఉన్నారో%ా% ఈ 18 నెలల కాలంలో రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ అమలు ఎలా జరుగుతుందో, గంటకోసారి పోయే కరెంట్ గురించి మీకైనా తెలిసేది. వాళ్ల బాధనో సంతోషాన్నో మీరు ప్రత్యక్షంగా తెలుసుకొనే అవకాశం కలిగేది. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. మేడమ్ పక్కనే ఉన్న సంగుపేట గ్రామం నుంచి లేదా ఇటువైపున్న చందంపేట వైపు నుంచైనా మీ పాదయాత్ర సాగి ఉంటే గ్రామాల్లో ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్త శిథిలావస్థకు చేరుతున్న డంప్‌యార్డ్, తాళాలు వేసిన గ్రామపంచాయతీ భవనాలు మీకు కనిపించేవి. సంగుపేట నుంచి ముందుకుపోతుంటే మీకు ఇంకో గ్రామం వస్తది. ఆ గ్రామం పేరు ఎస్ ఇటిక్యాల. దానిచుట్టూ కొన్ని దళిత కుటుంబాలుంటాయి. మీరు అక్కడికి వస్తారని వారు కూడా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే, దళిత కుటుంబాల అభివృద్ధి కోసం దళితబంధు ప్రవేశపెట్టిన కేసీఆర్ కొందరికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇచ్చారు. ఇంకో 11 వందల మంది లిస్ట్ ఫైనల్ అయి ఆ డబ్బు కలెక్టర్ ఖాతాలోకి వచ్చి ఉన్నది. ఇప్పుడు అక్కడున్న వాళ్లందరూ మీ పార్టీ ఇస్తానన్న రూ.12 లక్షల దళిత బంధు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. సంగుపేట నుంచి ముదిమాణిక్ గ్రామానికి వెళ్తుంది. అలా వెళ్లే ఆ రోడ్డుపై గజం లోతు గుంతలు చూసి ఇది మా ప్రభుత్వమేనా అని మీరు ఆశ్చర్యపోయేవాళ్లు. మన ప్రజాపాలన ప్రజల సౌకర్యాల మీద మీ అధిష్ఠానానికి ఒక పెద్ద రిపోర్ట్ ఇచ్చేవారేమో.

సరే మేడం ఇదంతా మా నియోజకవర్గం ప్రజల బాధలు. మేము కోరుకున్నట్టు మీ పాదయాత్ర సాగదు కదా! మీ పార్టీ నిర్దేశించినట్టు మీరు ముందు అనుకున్న తీరుగానే మీ పాదయాత్ర సంగుపేట నుంచి జోగిపేట వరకు సాగుతుంది సంతోషం. ఇప్పుడు అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వైపు ఓ కన్నేయండి.. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత, దామోదర రాజ నరసింహా ఎమ్మెల్యే అయిన తర్వాత, తను మంత్రి అయిన తర్వాత ఒక్కసారి కూడా ఈ కార్యాలయంలోకి అడుగు పెట్టలేదు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది స్థానిక ప్రజలు సమస్యలను చెప్పుకోవడానికి వచ్చే ఒక పరిష్కార కేంద్రంగా భావిస్తారు. కానీ, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా నియోజకవర్గ ప్రజల బాధలు కష్టాలు చెప్పుకోవద్దంటూ గత రెండేండ్లుగా తాళాలు వేసి ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చేవిధంగా ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. అలాగే ఎక్కడైనా ప్రభుత్వ ఉద్యోగులను కలిసి మాట్లాడే ప్రయత్నం చేయండి.

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉద్యోగుల జీతాలు పెంచిన కేసీఆర్‌ను కాదని ఎన్నో ఆశలు పెట్టుకొని ఈ ప్రభుత్వానికి ఓటు వేసినందుకు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ మాజీ ఉద్యోగుల వేదనను వినండి. అట్లాగే ఈ భారతదేశానికి పునాదిలాంటి వాళ్లు భారతదేశ అభివృద్ధిని ముందుకు తీసుకుపోయే మేధస్సు కలిగిన యువతరాన్ని, నిరుద్యోగులను కూడా కలిసే ప్రయత్నం చేయండి వారి వేదన, ఆవేదన వర్ణనాతీతం. నిజంగా మీరు వారితో మాట్లాడితే గనుక ఆ క్షణమే వాళ్లతో కలిసి మీరూ పోరాటానికి సిద్ధపడుతారు.

చివరగా ఏ హోదా లేకపోయినా మీకు ఎదురేగి సెల్యూట్ చేసే పోలీస్ అధికారులు మిమ్మల్ని రెండు రోజులు కంటికి రెప్పలా కాపాడుకుంటారు. దాంట్లో అనుమానం లేదు. అయితే మీ రాహుల్‌గాంధీ రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకొని ఎందుకు తిరుగుతున్నాడో, రాజ్యాంగం ప్రజలకు ఏమిచ్చిందో ఒకసారి పోలీసులకు చెప్పండి మేడం. రాజ్యాంగం మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చిందని, రాజ్యాంగం భావప్రకటన స్వేచ్ఛ ఇచ్చిందని, ఎవరు నమ్మిన సిద్ధాంతాన్ని వాళ్లు ఆచరించొచ్చు అని, ఎవరికి నచ్చిన రాజకీయాలు వారు ప్రచారం చేసుకోవచ్చని ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు అని వాళ్లకు చెప్పండి మేడం. ఈ హక్కుల కోసమే మన నాయకుడు రాహుల్‌గాంధీ రాజ్యాంగాన్ని చేతబట్టి తిరుగుతున్నాడని ఒక్కసారి అక్కడున్న పోలీస్ అధికారులకు చెప్పండి మేడం. ఎందుకంటే తప్పులను ఎత్తిచూపితే, వాటిని ప్రశ్నిస్తే ఇంటిముందు పోలీసులు ప్రత్యక్షమవుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టింగ్ పెడితే చాలు పిలిచి బెదిరిస్తున్నారు. దయచేసి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటానికి మీరైనా చొరవ చూపుతారని ఆశిస్తున్నా. మీకు ఈ లెటర్ రాస్తున్న సమయానికే మా పార్టీ మైనారిటీ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి అక్రమంగా నిర్బంధించారు. అంటే, మీ ప్రజా పాలన ఎలా ఉందో ప్రత్యక్షంగా చూసి తరించండి మేడం.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# జాతీయ అవార్డుల్లో తెలంగాణ 'బలగం'పై వివక్ష..

తెలంగాణ కుటుంబ విలువలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలకు పట్టం కట్టిన 'బలగం' సినిమా శుక్రవారం ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డుల్లో విస్మరణకు గురైంది. ఓ చావు నేపథ్య కథలో విస్తారమైన జీవన తాత్వికతను ఆవిష్కరించిన ఈ సినిమాకు జాతీయ అవార్డు ఖాయమని సినీ ప్రియులందరూ భావించారు. జాతీయ పురస్కారం మిస్ అయిందనుకుంటే, కనీసం తెలుగు ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా కూడా ఎంపిక చేయకపోవడం ప్రేక్షకులకు విస్మయానికి గురిచేసింది. ఈ తెలంగాణ మట్టి కథపై అవార్డుల సెలక్షన్ జ్యూరీ ఉద్దేశ్యపూర్వకంగా వివక్షను ప్రదర్శించిందనే విమర్శలొస్తున్నాయి. జాతీయ అవార్డుల ఎంపికలో సామాజిక ప్రయోజనంతో పాటు మానవీయ సంబంధాలు, సాంస్కృతిక చైతన్యం కలిగించే చిత్రాలకు పెద్దపీట వేస్తారు. అలాంటి అంశాలు పుష్కలంగా ఉండి సమకాలీన తెలంగాణ సినిమాకు నూతన జవసత్వాలు అందించిన చిత్రంగా అభివర్ణింపబడిన 'బలగం' చిత్రాన్ని ఏ కారణాలతో విస్మరించారని సినీ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు.

గ్రామాలను కదిలించిన 'బలగం' : వేణు యెల్దండి దర్శకత్వంలో ప్రియదర్శి , కావ్య కల్యాణ్‌రామ్, సుధాకర్ రెడ్డి, రూపలక్ష్మి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో దిల్‌రాజు 'బలగం' చిత్రాన్ని రూపొందించారు. విడుదలైన కొద్దిరోజుల్లోనే ఈ సినిమా తెలంగాణ గ్రామాలన్నింటిని కదిలించింది. దండోరా వేసి మరీ ఈ సినిమాను ప్రదర్శించారు. ఓ నలభై యాభై ఏళ్ల క్రితం ఎన్టీఆర్, ఏఎన్నార్ సినిమాలు విడుదలైతే వాటిని ఊరి పండుగలు, ఉత్సవాల్లో ప్రదర్శించేవారు. గ్రామీణులు బళ్లు కట్టుకొని సినిమాలు చూడ్డానికి వెళ్లేవారు. 'బలగం' విడుదలైన తర్వాత తెలంగాణ పల్లెల్లో మరలా అలాంటి దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. ఈ సినిమా ప్రదర్శనకు గ్రామ కూడళ్లు వేదికలయ్యాయి. బొడ్రాయి దగ్గర తెరలు కట్టి సినిమాను ప్రదర్శిస్తే ఊరి జనమంతా సినిమా చూస్తూ భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్న వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సినిమా ఓటీటీలో విడుదలైన తర్వాత కూడా ప్రజలు సామూహికంగా గ్రామ వేదికల్లో వీక్షించడం అరుదైన విషయంగా చెప్పుకున్నారు. ఎలాంటి కృత్రిమ హంగులు లేకుండా తెలంగాణ గ్రామీణ కుటుంబ అనుబంధాలను సహజంగా, స్వచ్ఛంగా దృశ్యమానం చేసిన ఈ సినిమాతో యావత్ తెలంగాణ సమాజం బాగా కనెక్ట్ అయింది. ఇంతలా జనబాహుళ్యాన్ని ప్రభావితం చేసిన సినిమాను జాతీయ అవార్డుల్లో పక్కనపెట్టడం తెలంగాణ ప్రాంతీయ సినిమాకు అన్యాయం చేయడమేనని ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'బలగం' చిత్రానికి ఉత్తమ చిత్రం కేటగిరీలో అవార్డు రాకపోవడంతో ఇక గ్రామీణ జీవితాలను దృశ్యమానం చేస్తూ, మానవీయ స్పృహతో నిర్మించే చిత్రాలకు అవార్డులను ఆశించడం వృథా అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



'బలగం' వెనక ఎంతో శ్రమ : 'బలగం' సినిమా కోసం దర్శకుడు వేణు యెల్దండి ఎంతగానో శ్రమించారు. కొన్నేళ్లు పరిశోధన చేసి ప్రామాణికమైన అంశాలతో స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఇక్కడి ప్రాంత నేపథ్య కథలు విరివిగా వచ్చాయి. సొంత రాష్ట్రంలో స్వీయ అస్తిత్వాన్ని చాటుతూ తెలంగాణ దర్శక రచయితలు సరికొత్త కథాంశాలతో ప్రతిభను చాటారు. ఈ కోవలో వచ్చిన చిత్రాల్లో 'బలగం' అత్యంత ప్రభావవంతమైన చిత్రంగా నిలిచింది. అందుక్కారణం ఈ సినిమా స్పృశించిన మానవీయ, సాంస్కృతిక అంశాలే. ఈ సినిమా చూసిన వారు తమ కుటుంబాలను తెరపై చూసుకున్న అనుభూతికిలోనయ్యారు. రక్త సంబంధాల బలగం ఎంత గొప్పదో తెలుసుకున్నారు. 'బలగం' ప్రభావంతో గొడవలతో విడిపోయిన తోబుట్టువులు, కుటుంబాలు ఒక్కటైన దృశ్యాలు కనిపించాయి. కొన్ని కుటుంబాలు ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారంటే 'బలగం'లోని భావోద్వేగాలు ప్రజల్ని ఎంతగా కదిలించాయో అర్థం చేసుకోవచ్చు. ఈ స్థాయిలో సామాజిక పరివర్తనకు దోహదం చేసిన కథ జాతీయ అవార్డుల జ్యూరీకి ఎందుకు నచ్చలేదన్నది ఇప్పుడు అంతటా చర్చనీయాంశంగా మారింది.

లాబీయింగ్ కావాల్సిందే : ఇప్పుడు ప్రాంతీయ సినిమాలను ఎంత గొప్పగా తీసినా లాబీయింగ్ లేకపోతే అవార్డులు దక్కించుకోవడం అసాధ్యమనే భావన నెలకొంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా మెలిగే రాజకీయ పార్టీలో లేదా వారి తాలూకు పరపతి కలిగిన వ్యక్తుల సిఫార్సు ఉంటే ఎలాంటి సినిమాకైనా అవార్డు తీసుకొని రావొచ్చన్న అభిప్రాయం బలంగా వినిపిస్తున్నది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పునర్వికాసం దిశగా పయనిస్తున్న తెలంగాణ ప్రాంతీయ సినిమా అస్తిత్వాన్ని అంగీకరించలేని కొందరు పెద్దల వల్లే 'బలగం' లాంటి సినిమా జాతీయ అవార్డుల్లో నిర్లక్ష్యానికి గురైందనే వాదన వినిపిస్తున్నది.

ప్రభ తగ్గిన జాతీయ అవార్డులు : బిజేపీ ప్రభుత్వ హయాంలో జాతీయ చలన చిత్ర అవార్డులు ఓ ప్రహసనంలా మారాయని, వాటి తాలూకు గౌరవం తగ్గిపోయిందని, రాజకీయ ప్రయోజనాల కోణంలోనే అవార్డులను సిఫార్సు చేస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. గత పదేళ్ల కాలంలో ప్రదానం చేసిన అవార్డులను పరిశీలిస్తే ఈ విషయం అవగతమవుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకప్పుడు ఉత్తమ చిత్రాల కేటగిరీలో యథార్థ జీవితానికి పట్టం కట్టిన చిత్రాలు, సాంఘిక ప్రయోజనాత్మక చిత్రాలు, గ్రామీణ కథలకు ప్రాధాన్యతనిచ్చేవారు. కానీ బీజేపీ హయాంలో పక్కా మాస్ కమర్షియల్ చిత్రాలను ఉత్తమ చిత్రాలుగా ఎంపిక చేసే ధోరణి పెరిగిందని, హీరోల తాలూకు ఇమేజ్‌ను రాజకీయపరంగా క్యాష్ చేసుకునేందుకు అవార్డులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలొస్తున్నాయి. ముఖ్యంగా బిజెపీ పార్టీ తాలూకు సైద్ధాంతిక అజెండాను ప్రచారం చేసే ప్రాపగాండ మూవీస్‌కు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, మొత్తంగా జాతీయ అవార్డుల్లో రాజకీయజోక్యం మితిమీరిపోయిందనే అభిప్రాయలు సినీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.



# కంగనా రనౌత్ పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు..!

బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు పంజాబ్-హర్యానా హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బటిండా కోర్టులో పెండిరగ్‌లో ఉన్న క్రిమినల్ పరువు నష్టం దావా రద్దు చేయాలంటూ కంగనా దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. ఐపీసీ సెక్షన్లు 499, 500 కింద అభియోగాలు మోపారని, మేజిస్ట్రేట్ జారీ చేసిన సమన్ల ఉత్తర్వు చట్టబద్ధమైనదని జస్టిస్ త్రిభువన్ దహియా సింగిల్ బెంచ్ స్పష్టం చేసింది. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఉద్యమంపై ఆమె చేసిన ట్వీట్‌పై పరువు నష్టం కేసు నమోదైంది. కంగనా చేసిన రీట్వీట్‌లో బటిండాకు చెందిన మహిందర్ కౌర్ ఫొటోలో అందులో ఉన్నది. ఢల్లీ షాహిన్‌బాగ్ నిరసన తెలుపుతున్న మహిళలో లింక్ చేయడంపై తన పరువు భంగం కలిగించారని ఆమె కోర్టును ఆశ్రయించారు. దాంతో కోర్టు పరువు నష్టం కేసులో కంగనాకు వ్యతిరేకంగా సమన్లు జారీ చేసింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కంగనా రనౌత్ మరింత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని.. అన్ని ఆధారాలను పరిశీలించిన తర్వాత చట్టపరమైన ప్రక్రియ మేరకు మేజిస్ట్రేట్ సమన్లు జారీ చేశారని హైకోర్టు పేర్కొంది. ట్వీట్‌లో ఆమె ఉద్దేశమేమీ తప్పు కాదని.. సరిగ్గానే ట్వీట్ చేసిందని కంగనా తరఫు న్యాయవాది వాదనలు వినిపించినా కోర్టు అంగీకరించలేదు. కంగనా ఆ ట్వీట్ చేయలేదని.. కేవలం రీట్వీట్ చేసిందని.. ట్వీట్‌లో గౌతమ్ యాదవ్ పేరును చేర్చలేదని.. కంగనాపై మాత్రమే పిటిషన్ దాఖలైందంటూ చేసిన వాదనలను సైతం కోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు 2021 రైతు ఉద్యమం సమయంలో కంగనా ఈ ట్వీట్ చేసింది. ఆ ట్వీట్‌లో మహిందర్ కౌర్ అనే 87 ఏళ్ల వృద్ధ మహిళ రూ.200 తీసుకుని ఆందోళనకు వచ్చినట్లుగా కంగనా ట్వీట్ చేశారు.

# ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి

కేంద్ర ప్రభుత్వం 71 వ నేషనల్ ఫిల్మ్ అవార్డులను ప్రకటించింది. ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి జాతీయ అవార్డును అందుకుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీలీల కీలక పాత్రలో నటించగా.. కాజల్ హీరోయిన్ గా నటించింది. 2023 లో రిలీజ్ అయినా ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ సినిమా ఎన్నో అవార్డులను అందుకుంది. నేలకొండ భగవంత్ కేసరిగా బాలయ్య నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఈ సినిమాలో చూపించిన గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ అనే పాయింట్ ప్రతి ఒక్క తల్లిదండ్రులకు ఒక గుణపాఠం గా చూపించింది. ఇక ఈ విషయం తెలియడంతో నందమూరి ఫ్యాన్స్ సంబురాలు మొదలుపెట్టారు. ఈ ఏడాదిలోనే బాలయ్యకు పద్మభూషణ్ వరించింది. ఆ ఆనందంలో ఉన్నప్పుడే మరో జాతీయ అవార్డును ఆయన సినిమాకు రావడం హర్షించదగ్గ విషయమని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.



## అతన్నే పెళ్లి చేసుకుంటా.. అనుష్క శెట్టి క్లారిటీ

20 ఏళ్లుగా దక్షిణాది సినీ పరిశ్రమలో తనదైన స్థానాన్ని సంపాదించుకున్న అగ్రహీరోయిన్ అనుష్క శెట్టి ఇప్పటికీ టాప్ లీగ్‌లో కొనసాగుతోంది. అనుష్క తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన చాలా మంది హీరోయిన్‌లు ఇప్పటికే పెళ్లి చేసుకుని కుటుంబ జీవితంలోకి అడుగుపెట్టినప్పటికీ, స్వీటి మాత్రం తనకు నచ్చిన దారిలో సాగుతూ కెరీర్‌ను కొనసాగిస్తోంది. 2005లో నాగార్జున హీరోగా నటించిన 'సూపర్' సినిమా ద్వారా వెండితెరపై అరంగేట్రం చేసిన అనుష్క, తన అందంతో, అభినయంతో తక్కువ సమయంలోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. క్లాస్, మాస్ తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. స్టార్ హీరోలందరితో కలిసి హిట్టైన సినిమాలు చేసింది. 'బాహుబలి' అనంతరం ఆమెకు పాన్-ఇండియా క్రేజ్ వచ్చింది. అదే సమయంలో సహనటుడు ప్రభాస్‌తో అనుష్క డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు మొదలయ్యాయి. వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ విషయాలను అనుష్క, ప్రభాస్ ఇద్దరూ ఖండిరచారు. ఆ తరువాత ఓ ప్రముఖ వ్యాపారవేత్తతో కూడా అనుష్క పెళ్లి వార్తలు చక్కర్లు కొట్టాయి. అవి కూడా చివరికి వదంతులేనని తేలిపోయాయి. తాజా ఇంటర్వ్యూలో పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది అనుష్క. ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ%ౌ% బాహుబలి విడుదలైన తర్వాత నాపై పెళ్లి ఒత్తిడి ఎక్కువైంది. కుటుంబ సభ్యులే కాదు, మీడియా నుంచి కూడా ఇదే ప్రశ్న వస్తోంది. నాకు పెళ్లిపై పూర్తి నమ్మకం ఉంది. సరైన వ్యక్తి, సరైన సమయం వచ్చినప్పుడు తప్పకుండా పెళ్లి చేసుకుంటా. ప్రేమ లేకుండా పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదు. నేను ప్రేమించే వ్యక్తినే వివాహం చేసుకుంటాను. నా తల్లిదండ్రులు ఈ విషయంలో నాకు మద్దతుగా ఉన్నారు అని చెప్పింది. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తిని మాత్రం పెళ్లి చేసుకోను అని అనుష్క తేల్చి చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆమె భవిష్యత్తు జీవిత భాగస్వామి ఇండస్ట్రీ వ్యక్తి కాదనే క్లారిటీ వచ్చింది. కాగా, రవి తేజ, నాగార్జున, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్ సినిమాలు చేసిన అనుష్క, ఇటీవల సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. ఈ విరామం ఆమె వ్యక్తిగత జీవితంపై ఊహాగానాలకు దారితీసింది. ప్రస్తుతం ఆమె నటించిన 'ఘాటి' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రంపై మంచి అంచనాలున్నాయి. విడుదల తేదీపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

# జాతీయ అవార్డుల వేదికపై టాలీవుడ్ తన సత్తా చాటింది

టాలీవుడ్.. ఎప్పటికప్పుడు ఇండస్ట్రీలో తన సత్తా చాటుతూనే ఉంది. దూసుకుపోతున్న ప్రపంచంకు ధీటుగా టాలీవుడ్ కూడా ఎంతో విభిన్నంగా ఆలోచిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంటుంది. తాజాగా 71 వ జాతీయ అవార్డుల వేదికపై టాలీవుడ్ మరోసారి తన సత్తా చాటింది. ఏకంగా 7 అవార్డులను కైవసం చేసుకొని తెలుగువారి గర్వాన్ని పెంచేసింది. మరి ఆ 7 అవార్డులు ఏఏ విభాగంలో ఎవరెవరికి వచ్చాయి.. ఎవరెవరు జాతీయ అవార్డును అందుకోబోతున్నారో చూద్దాం.టాలీవుడ్ సినిమా ట్రైలర్‌లు



**బెస్ట్ తెలుగు ఫిల్మ్** : భగవంత్ కేసరి నందమూరి బాలకృష్ణ అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కిన సినిమా భగవంత్ కేసరి. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహూ గారపాటి నిర్మించిన ఈ సినిమా 2023 లో రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో బాలయ్యకు కూతురుగా శ్రీలీల నటించింది. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే 'వరంగల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ భగవంత్ కేసరి (బాలకృష్ణ). ఆ జైలర్ శ్రీకాంత్ (శరత్‌కుమార్) ఓ ప్రమాదంలో చనిపోతాడు. ఆయనకు జైలర్ చేసిన సాయానికి కృతజ్ఞతగా జైలు అధికారి కూతురు అయిన విజ్జి పాప (శ్రీలీల) ను ఆర్మీ ఆఫీసర్ చేయాలనుకుంటాడు. ఇంకోపక్క విజ్జీని చంపేందుకు బిజినెస్‌మెన్ రాహుల్ సంఘ్వీ (అర్జున్ రాంపాల్) ప్రయత్నిస్తుంటాడు? విజ్జీని అతడు ఎందుకు చంపాలని అనుకున్నాడు? భగవంత్ కేసరి రాహుల్ సంఘ్వీ నుండి విజ్జిని ఎలా కాపాడాడు? విజ్జిని సైన్యంలోకి పంపాలన్న భగవంత్ కేసరి లక్ష్యం నెరవేరిందా? అడ్డంకులను దాటి భగవంత్ కేసరి ఆమెను ఆర్మీ ఆఫీసర్ చేయగలిగాడా? అనేదే మిగతా సినిమా కథ. బనావో బేటీకో షేర్ అనే లైన్ తో ఈ సినిమాను తెరకెక్కించాడు అనిల్.

బెస్ట్ యాక్షన్ డైరెక్షన్ అవార్డు మరియు బెస్ట్ ఫిల్మ్: యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ కామిక్ అవార్డు హనుమాన్

కుర్ర హీరో తేజా సజ్జ, అమృత అయ్యర్ జంటగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం హనుమాన్. మొట్ట మొదటి సూపర్ హీరో చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. స్టార్ హీరోల సినిమాలతో పోటీ పడి మరీ సంక్రాంతి విన్నర్ గా నిలిచింది. ఇక ఈ సినిమాలోని విజువల్స్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యిపోయారు. తక్కువ బడ్జెట్ లో అంత క్వాలిటీ విజువల్స్ కు ఆశ్చర్యపోయారు. ఇక ఇప్పుడు ఈ సినిమా యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ కామిక్ విభాగంలో జాతీయ అవార్డును అందుకుంది. అంతేకాకుండా బెస్ట్ స్టంట్ కొరియోగ్రఫీగా కూడా అవార్డును కైవసం చేసుకుంది.

**బెస్ట్ మేల్ సింగర్** : ప్రేమిస్తున్నా, రోహిత్ విపిఎస్ఎన్ మరియు బెస్ట్ స్క్రీన్ ప్లే: సాయి రాజేష్ బేబీ మూవీ విరాజ్ అశ్విన్, ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రలుగా సాయి రాజేష్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బేబీ. %ాఖచీ% నిర్మించిన ఈ సినిమా 2023 లో రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. చిన్న సినిమాగా రిలీజ్ అయిన బేబీ టాలీవుడ్ లోనే ట్రెండ్ సెట్టర్ గా మారింది. ముఖ్యంగా వైష్ణవి చైతన్య, ఆనంద్ దేవరకొండ నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఇక ఈ సినిమాలోని ప్రేమిస్తున్నా సాంగ్ ఇప్పటికీ బ్రేకప్ అయినవారికి ఫేవరేట్ గా మారిపోయింది. ఆ సాంగ్ పాడిన సింగర్ రోహిత్ విపిఎన్ కే ఉత్తమ జాతీయ సింగర్ అవార్డు వచ్చింది. ఇక బెస్ట్ స్క్రీన్ ప్లే అవార్డు సాయి రాజేష్ సొంతం చేసుకున్నాడు. టాలీవుడ్ సినిమా ట్రైలర్‌లు

**బెస్ట్ లిరిక్స్:** బలగం ఊరు పల్లెటూరు, కాసర్ల శ్యామ్

ఊరు.. పల్లెటూరు అంటూ ఒక్క సాంగ్ తో అన్ని పల్లెటూర్లను ఏకం చేశాడు లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్. ప్రియదర్శి, కావ్య కళ్యాణ్ రామ్ జంటగా కమెడియన్ వేణు డైరెక్టర్ గా పరిచయం అయిన సినిమా బలగం. దిల్ రాజు కుమార్తె హన్షిత రెడ్డి ఈ సినిమాను నిర్మించింది. 2023 లో రిలీజ్ అయిన బలగం ఇండస్ట్రీ మొత్తాన్ని షేక్ ఆడిరచేసింది. ముఖ్యంగా ఆ ఊరు .. పల్లెటూరు సాంగ్ పాన్ ఇండియా లెవెల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు అదే సాంగ్ లిరిక్స్ కు ఉత్తమ జాతీయ అవార్డు వరించింది.

బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్: సుకృతి వేణి బండ్రెడ్డి, గాంధీ తాత చెట్టు

స్టార్ డైరెక్టర్ సుకుమార్ ముద్దుల తనయ సుకృతి వేణి తన మొదటి సినిమాతోనే జాతీయ అవార్డును అందుకుంది. ఆమె బాల నటిగా నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. ఈ సినిమా రిలీజ్ అవ్వకముందే ఎన్నో అవార్డులను అందుకుంది. రిలీజ్ అయ్యాకా సుకృతి వేణి నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ వయస్సులోనే ఆమె నటనను చూసి మెచ్చుకున్నారు. ఇక ఇప్పుడు ఈ చిన్నారికి జాతీయ అవార్డు వరించింది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in